పురిటి నొప్పులతో వాగు దాటుతున్న నిండు గర్భిణీ 5

నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులపై క్రిమినల్ చర్యలు లేనట్లేనా?? 4

సూర్యాపేట మంగళవారం 10-09-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 197 పేజీలు: 4 వెల: రూ.1/-

తెలంగాణ విద్యార్థులకు

హ్యాండ్లూమ్ కోర్సులు

- విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లకుండా వెసలుబాటు
- ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్9(నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ' మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో పాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు.

బీమా పాలసీలపై జిఎస్టీ నిర్ణయం వాయిదా

- క్యాన్సర్ మందులపై జిఎస్టీ 5శాతానికి తగ్గింపు
- స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి కుదింపు
- జిఎస్టీ మండలి భేటీలో నిర్మలా సీతరామాన్ నిర్ణయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా పడింది. నవంబర్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం వెలువడనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలపై, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది. కౌన్సిల్ సమావేశం అనంతరం సమావేశం వివరాలను విలేకరుల సమావేశంలో మంత్రి వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు.

సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం

- బుడమేరు ప్రాంత ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే
- గొల్లప్రోలు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

కాకినాడ,సెప్టెంబర్9((నిజం చెపుతాం న్యూస్)

సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో పర్యటించిన పవన్.. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై కలెక్టర్‌తో మాట్లాడారు. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. బుడమేరు గురించి మాట్లాడుతూ.. బుడమేరు ఆక్రమణకు పాల్పడిన వారితో మాట్లాడాలి. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది. నదులు, వాగుల ప్రాంతాల్లోని కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలని పవన్ అన్నారు.ఏలేరు వరద ముంపు కారణంగా గొల్లప్రోలులో నీట మునిగిన జగనన్న కాలనీ , పంట పొలాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలిం చారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డవాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. పడవలో వెళ్లి ముంపు ప్రాంతాలను పవన్ పరిశీలించారు.

భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

- కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
- మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు
- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం
- చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, సెప్టెంబర్ 9(నిజం చెపుతాం న్యూస్)

వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు.

హైదరాబాద్-నాగపూర్ మధ్యన వందే భారత్

- 15న ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్ 9((నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణ గడ్డ నుంచి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పరుగులు పెట్టనుంది. సికింద్రాబాద్ –నాగ్‌పుర్ స్టేషన్ల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైలు సర్వీసులంచేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్ రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోమవారం అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి పలు ప్రాంతాలకు నాలుగు వందే భారత్ రైళ్లు సేవలందిస్తుండగా.. ఐదో రైలు ఈ నెల 15నుంచి పరుగులు పెట్టబోతోందన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు నగరాల మధ్య 578 కి.మీల దూరాన్ని కేవలం ఏడు గంటల 15 నిమిషాల్లోనే పూర్తి చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. ఈ రైలు నాగ్‌పుర్‌లో ఉదయం 5 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 12.15గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాద్‌లో బయల్దేరి.. రాత్రి 8.20గంటలకు నాగ్‌పుర్ చేరుకుంటుందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాజీపేట, రామగుండం, బల్లార్షా, చంద్రాపుర్, సేవాగ్రామ్ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుందని తెలిపారు.

అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

- పిఎసి ఛైర్మన్‌గా అరికపూడి గాంధీ
- స్పీకర్ నిర్ణయంపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్9(నిజం చెపుతాం న్యూస్)

శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి చైర్మన్ గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా(అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.

ధోబి ఘాట్ చాకరికుంటలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సమీకృత కార్యాలయంలో దోబీ ఘాట్ చాకలి కుంటలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే కు వినతి పత్రమును అందజేశారు.ఈ సదర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ... రామన్నపేట గ్రామంలో రజక సహకార సంఘనికి చెందిన సర్వేనెంబర్ 698 ఏ2-05 గుంటల భూమిని దోబీ ఘాట్ కొరకు రజక సంఘనికి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.అట్టి భూమి నందు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా లవణం చంద్రశేఖర్ తండ్రి సత్య నారాయణ,పచ్చ సుశీల భర్త మురళి,దండ్ల సమ్మయ్య,తండ్రి వెంకటయ్య,కుంకు శీను, తండ్రి వెంకటయ్య కుంకు శీను,రమణయ్య తండ్రి తిరుపతయ్య శివరాత్రి మోహన్ తండ్రి రాములు రామన్నపేట మరియు కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా అక్రమంగా ఈ యొక్క రజకుల ధోబిఘట్ ప్రదేశమును భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినారు. ఈ విషయం పైన విచారణ చేసి దౌర్జన్యంగా చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించి కూల్చివేసి ఆక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్ వేడుకున్నారు. రజక సంఘం సహకార సంఘం ధోబిఘాట్ స్థలాన్ని కాపాడి మాకు న్యాయం చేయగలరని కోరారు. కార్యక్రమంలో రజక సంఘల జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శివకుమార్,రజక సహకారసంఘం అధ్యక్షుడు అక్కనపల్లి లింగయ్య,దామర నరసింహ మండ మల్లేశం దాగునూరి బాలరాజు, నామవండి అంజయ్య తునికి శివకుమార్ దావులూరి నరేష్ కల్లూరి నరసింహ దామర అంజయ్య,సభ్యులు పాల్గొన్నారు.

అక్షర బాణాలతో లక్ష్యాన్ని ఛేదించిన కాళోజి

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణా ప్రజల గుండె చప్పుడు, వైతాళికుడు, ఉద్యమ శిల్పి, తెలంగాణా సంస్కృతీ సంప్రదాయాల వారధి అయిన కాళోజి తన కవితల ద్వారా ప్రజలను చైతన్యపరచి, అక్షర బాణాలతో లక్ష్యాన్ని ఛేదించారని కె.యన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ మల్లిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జరిగిన తెలంగాణా భాషా దినోత్సవానికి అధ్యక్షత వహించిన ఆయన కాళోజి చిత్రపటానికి పూలమాలను అలంకరి%శీ%పజేసి, నివాళులు అర్పించిన అనతరం కాళోజి తెలంగాణా నేల, భాష, కట్టుబాట్లు, సంస్కృతీ పరిరక్షణకై తన యావత్ జీవితాన్ని అర్పించిన త్యాగశీలి అని, బడుగు, బలహీనుల గొడవే తన గొడవగా మలచుకొని, ప్రజాకవి అయినారని కొనియాడారు. అన్యాయాన్ని ఎదిరించిన వాడే తనకు ఆరాధ్యుడని, అన్యాయం అంతమొందితేనె తన గొడవకు ముక్తి లభిస్తుందని చెప్పడమే కాక విద్యార్థులకు కావలిసింది బడి పలుకుల భాష కాదని, పలుకుబడుల భాష కావాలని చెప్పి మాట్లాడే భాషలో రచనలు, విద్య ఉంటేనే అవి ప్రజలకు చేరి సత్వర ప్రయోజనాన్ని చేకూరుస్తాయని బోధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఇటీవల మరణించిన కాసుల బాధ హరిబాబు దశదినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.ఈ సంధర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తన వంతు సహకారంగా వారికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మరియు ఆలేరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ లచే వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.వారివెంట ఏఎంసి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్,రైతు విభాగం అధ్యక్షులు జుకంటి ఉప్పలయ్య,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ మైనార్టీ నాయకులు ఏండి.ఫయాజ్, బిక్షమయ్య,యువసేన ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎండీ.గోరె,యూత్ నాయకులు ఎండీ.అస్సు,సుదర్శన్,కాసుల బాధ శివ,శ్రావణ్, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

బనావత్ సరిత మృతి బాధాకరం:ఎమ్మెల్సీ కోటిరెడ్డి.??

తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 9 నిజం చెప్తాం న్యూస్

నాగార్జున సాగర్ నియోజకవర్గం.....కమల నెహ్రూ ఏరియా ఆస్పత్రి మార్చురీ హిల్ కాలనీ నందు...తిరుమలగిరి సాగర్ మండలం, గర్గనట్ తండాకి చెందిన....బనావత్ సరిత నిన్న సాయంత్రం విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగింది. ఈరోజు ఆమె యొక్క పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన.....నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు. రోజువారి కూలికి వెళ్లి సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటికి చేరుకొని తన ఇంటి గేటు తీయబోగా విద్యుత్ ఘాతానికి గురైన సరిత మరణం బాధాకరణమని,ఆమె మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఎమ్మెల్సీ గారితో పాటు.....ఉమ్మడి అనుముల మండల ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, కొత్తపల్లి పిఎసియస్ డైరెక్టర్ దేశ బాలు నాయక్, గర్గనేట్ తండ తాజా మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, మాజీ సర్పంచ్ రంగసాయి నాయక్, కిచ్య తండా తాజా మాజీ సర్పంచ్ స్వామి నాయక్, తునికి నూతల తాజా మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్ కిషోర్ నాయక్,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి,కాట్నం సతీష్ గౌడ్,లాలూ నాయక్, తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట,సెప్టెంబర్9(నిజంచెపుతాం) ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా అసెంబ్లీ లో కాళోజీ చిత్రపటానికి శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించరు.ఈ సందర్భంగా తెలంగాణ భాష,సాహిత్యానికి కాళోజీ నారాయణ రావు చేసిన సేవలను స్మరించుకున్నారు.

16,వ ఆర్థిక సంఘం సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,సెప్టెంబర్ 9(నిజంచెపుతాం):

16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ అనగార్యతెలంగాణ రాష్ట్ర పర్యటన నిమిత్తం సోమవారం హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధుతో సమావేశమయ్యారు

ఈ సందర్భంగా పురపాలక శాఖ సమస్యలను తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలియజేశారు.దేశంలోనే అవార్డులకు తెలంగాణ పురపాలికలు, కార్పొరేషన్లు నిలయలంగా మారాయని 50%శాతానికి పైగా పట్టణీకరణ జరిగిందని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధిక నిధులు వచ్చేలా చూడాలని కోరారు.పురపాలక పనులలో జీఎస్టీ మినహాయింపులు ఇవ్వాలని,జిఎస్టి వల్ల కాంట్రాక్టర్లు ఎవరు పనులు చేయడానికి ముందుకు రావడం లేదని,అభివృద్ధి కుంటుపడుతుందని ఈ సందర్భంగా కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఉన్న సర్కులర్ ను ఎస్ఎస్ఆర్ రేటు కనుగుణంగా పెంపుదల చేసి,

2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయింపు జరుగుతుందని అలా కాకుండా ప్రస్తుతం ఉన్న జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయించాలని విన్నవించారు.ఈ సందర్భంగా ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ధాన కిషోర్, సిడిఎంఏ గౌతం, పలువురు మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కొరకు కలెక్టర్ కు వినతి పత్రం

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్).

నల్గొండ కలెక్టరేట్ ఆవరణలో జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల సమావేశంలో సంఘం అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ముఖ్యమైన అంశాలపై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు నిన్న సీఎం రేవంత్ రెడ్డి భూమి పట్టాలు అందజేశారు. ఇకపై, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుంది," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, నల్గొండ జిల్లా జర్నలిస్టులకు ఫ్లాట్ల అంశాన్ని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు గార్లపాటి కృష్ణారెడ్డి వివరించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ, "ప్రభుత్వ విధి విధానాలు పూర్తయిన వెంటనే, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందజేస్తాం," అని హామీ ఇచ్చారు.అంతేకాక, గతంలో 59 జీవో ఆధారంగా తప్పుడు నివాస పత్రాలు, నకిలీ బిల్లులతో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని రెండు రోజుల్లో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో దోసపాటి సత్యనారాయణ సూర్య బ్యూరో, కిరణ్ రెడ్డి ఐ న్యూస్, అశోక్ రెడ్డి టీవీ5, చంద్రశేఖర్ రెడ్డి 10టీవీ, సివిఆర్ రాము, మాధురి యాదగిరి, పంచలింగం, గోలి విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, జుబేర్ హైమద్, అతిక్ హైమత్, అంజత్ ఖాన్, దోటి శ్రీను, కెమెరామెన్స్ శంకర్, వెంకట్ చిలుముల నరేందర్ సూర్య, పిట్టల రామకృష్ణ, వెనమల రమేష్ బాబు, అశోక్ నరసింహ స్వామి, జాజాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిల్వేరు బాలరాజ్ గౌడ్, మాడోత్ విట్టల్ నాయక్

రాజపేట మండలానికి రెండు డైరెక్టర్ స్థానాలు

రాజపేట ,సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)

రాజపేట మండలం లోని ఇద్దరు సీనియర్ కాంగ్రెస్ నాయకులైన రైతులకు ఆలేరు మార్కెట్ కమిటీ లో డైరెక్టర్లుగా నియమించారు. సోమవారం ఏపీసి సెక్రటరీ రఘునందన్ రావు ఆలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నామినేటెడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన సిల్వేరు బాలరాజ్, పుట్టగూడెం గ్రామానికి చెందిన మాడోత్ విట్టల్ నాయక్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. మండలంలో బీసీ గౌడ సామాజిక వర్గానికి ఒక డైరెక్టర్ పదవి, ఎస్టి సామాజిక వర్గానికి మరొక డైరెక్ట్ పదవి లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అప్పగించారు. రఘునాథపురం గ్రామానికి చెందిన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌట్ లక్ష్మణ్, మండల ఎస్సీ సెల్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేణి నవీన్ కుమార్, మండల నాయకులు మేడిశెట్టి సురేష్ తదితరులు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి నూతనంగా నియమితులైన సిల్వర్ బాలరాజు గౌడ్, విట్టల్ నాయక్ లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తమకిచ్చిన పదవులకు పూర్తి న్యాయం చేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అవకాశం ఇచ్చిన బీర్ల ఐలయ్యకు, ఇతర పార్టీ పెద్దలకు నూతనంగా నియమితులైన డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, విట్టల్ నాయక్ లు కృతజ్ఞతలు చెప్పారు.

క్రిస్టియన్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కి సత్కారం

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

ఈ రోజు ఉదయం మిర్యాలగూడ పట్టణంలో క్రిస్టియన్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా, మిర్యాలగూడ నియోజక వర్గంలో క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా, సమాధుల తోట స్థలం కేటాయింపు, ప్రహరీ గోడ, గేటు నిర్మాణానికి నిధుల మంజూరు వంటి ముఖ్యమైన అంశాలపై వినతి పత్రం సబ్ కలెక్టర్ అందజేయబడింది. గౌరవనీయులైన సబ్ కలెక్టర్ గారు ఈ వినతిని స్వీకరించి, వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ క్రిస్టియన్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, ప్రధాన కార్యదర్శి చిలుక విద్యాసాగర్, ముఖ్య సలహాదారు సాల్మన్, ఉపాధ్యక్షులు ఎలిషా రోశయ్య, కోశాధికారి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ చార్లెస్ బెంజమిన్, హెంద్రీ మోజెస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇజ్రాయిల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాబురావు, సుకుమార్, మనోజ్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి కార్యక్రమాల్లో రజకుల కు ప్రాధాన్యత కల్పించాలి

జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించి సంక్షేమ పథకాల అమలు చేయాలి..రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09(నిజం చెపుతాం)

తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత స్వర్గీయ చాకలి ఐలమ్మ పేరిట ప్రభుత్వం నిర్వహించే జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షిస్తున్నామని ప్రతి కార్యక్రమంలో రజకుల నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడినా వీరనారి చాకలి ఐలమ్మ వారసులైన రజకులకు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చేతివృత్తులపై ఆధారపడి నేటికీ విద్య రాజకీయ ఉద్యోగ రంగాలలో అన్ని కులాల కంటే ఎంతో వెనుకబడిపోయారని రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రతి మండలంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గాజరాజు నరేష్,గట్టికొప్పుల శ్రీనివాస్,సిరికొండ శ్రీనివాస్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు బీసీ సంక్షేమ సంఘం అభినందనలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి) నూతన అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల లింగంగౌడ్ అభినందించారు. హైదరాబాద్‌లో నేడు మహేష్ కుమార్ గౌడ్‌ను బీసీ సంఘాల నేతలు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ గౌడ్‌ను టీపిసిసి అధ్యక్షుడిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు పీసీసీ పీఠం ఇవ్వాలని మా పోరాటం వర్ధిల్లింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీల ఆకాంక్షలను గౌరవించి, సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని టీపిసిసి పీఠాన్ని బీసీలకు కట్టబెట్టడాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఈ నిర్ణయం ద్వారా రాహుల్ గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కి బీసీ సామాజం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం,"

దుష్ప్రచారలు మానుకోవాలి హెచ్చరిస్తున్న కాంగ్రెస్ నేతలు

అసత్యాలు మాట్లాడితే ఖమ్మం లో జరిగిన విధంగానే కోదాడలో జరుగుతుంది–

ఐదు సంవత్సరాలలో నీవు తెచ్చిన నిధులు 8 నెలల్లో మేము తెచ్చిన నిధుల్లో 50% ఉన్న ముక్కు నెలకు రాస్తాం–

అనవసరమైన ఆరోపణలు మానుకొని ప్రతిపక్షంగా మీ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి–

70 వేల ఓట్లతో ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు–

ఆచితూచి మాట్లాడితే మంచిదని మాజీ ఎమ్మెల్యే బొల్లంను హెచ్చరించిన కాంగ్రెస్ నేతలు–

కోదాడ, సెప్టెంబర్ 09(నిజం చెపుతాం)

వరద బాధితులకు ముంపు గ్రామాల ప్రజలకు ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా కలిపిస్తూ గత పది రోజులుగా తిరుగుతున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మోతే లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేసి వరదలో మృతి చెందిన వారికి 5 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి పరిహారం అందించిన ఉత్తమ్ పద్మావతి రెడ్డిని విమర్శించడం అర్ధరహితం అన్నారు. అధికారులు ఇప్పటికే ఇల్లు కూలిపోయిన, పొలాలు మునిగిన, వారికి పరిహారం అందించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని గ్రామాల్లో వరద బాధితులకు నిత్యవసరాలు అందిన మాట వాస్తవం కాదా అన్నారు.మీ హయాంలో ప్రజాప్రతినిధులకు పదవులు ఇచ్చి ఉత్సవ విగ్రహాలుగా మార్చి అవమానించింది నిజం కాదా అన్నారు.ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి శ్రీను, వెంకట్, ఖదీర్ పాషా, చందు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి లో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు..

సూర్యాపేట్ ప్రతినిధి స్టెప్ నెంబర్ 9 నిజాం చెపుతా%శీ% న్యూస్

సాగర్ కెనాల్, శ్రీరామ్ సాగర్ కెనాల్ లలో నిమర్జనం చేయొద్దు.

స్థానికంగా ఉన్న చెరువులు, కుంట లలో నిమర్జనం చేసుకోవాలి.

ప్రమాదాలకు దూరంగా ఉండాలి.

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రతి మండపాన్ని గ్లోబల్ జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించే నీటిలో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు, ముఖ్యంగా సాగర్ కాల్వ, శ్రీరామ్ సాగర్ కాల్వల్లో విగ్రహాలు నిమర్జనం చేయవద్దు అని ఎస్పి కోరారు. గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే %ూ్రా%, రంగుల వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగే అవకాశం ఉన్నది అన్నారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను స్థానికంగా అందుబాటులో ఉండే చెరువులు, కుంట లలో నిమర్జనం చేసుకోవాలి అని కోరారు. నిమర్జనం కోసం వాహనాల్లో ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదకరమైనది అని అన్నారు. నిమర్జనం సమయంలో పిల్లలను, మహిళలను, వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దు, డీజే లు ఉపయోగించవద్దు, బాణాసంచా కాల్చవద్దు అని ఎస్పి కోరారు.

దామచర్లలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

నల్గొండ జిల్లాలో సోమవారం ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలోఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపినవివరాల ప్రకారం..నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోనిదామరచర్ల మండలం బొత్తలపాలం వద్ద ఆగిఉన్న బొలెరో వాహనాన్ని డీసీఎం లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా

మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా

ఆసుపత్రికి తరలించారు. మృతులు ఇద్దరుదేవరకొండ పట్టణానికి చెందిన యాది, రిజ్వాన్‌గా పోలీసులు గుర్తించారు. కేబుల్ పనులుచేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లుతెలుస్తోంది. వాడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మిర్యాలగూడలో యూనికేర్ హెూమియోపతి హాస్పిటల్ ప్రారంభం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్). మిర్యాలగూడ పట్టణం లోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనికేర్ హెూమియోపతి హాస్పిటల్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడంలో హెూమియోపతి వైద్యం కీలక పాత్ర పోషిస్తుంది. హెూమియోపతి ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్యలనైనా శస్త్ర చికిత్స లేకుండా నయం చేయగల సామర్థ్యం ఉంది. ఇది ప్రపంచంలో ఏకైక వైద్యం" అని వారు అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ సహా అనేక మంది పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

మిర్యాలగూడ మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ శుభాకాంక్షలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిర్యాలగూడ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ హర్షం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం టిపిసిసి నిర్ణయం సామాజిక వర్గానికి కేటాయించడం హర్షనీయమన్నారు . మహేష్ కుమార్ గౌడ్ నియామకం సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా సామాజిక వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు . అదేవిధంగా మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సామాజిక వర్గం తరఫున రాహుల్ గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కాళోజి నారాయణరావు జయంతి మిర్యాలగూడలో ఘన నివాళి

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్). తెలంగాణ రాష్ట్రానికి, ప్రజల ఆకాంక్షలకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని, మిర్యాలగూడ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, నియోజకవర్గ అధ్యక్షులు జి. మహేష్, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి పి. శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రవి నాయక్, మహేష్ నాయుడు, కిరణ్ దేవకి, సాయి, బిమ్లా నాయక్, విష్ణు, ఫయాజ్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా కవి కాళోజి నారాయణరావు ప్రత్యేకతలను వివరిస్తూ, "కాళోజి గారు తన కవిత్వం ద్వారా రాష్ట్ర ఆకాంక్షలను కదిలించారు. ఆయన కవిత్వం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చి, ఉద్యమాలకు పునాదిగా నిలిచింది. ఆయన సేవలను మేమెప్పటికీ మరువలేం," అని టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా కాళోజి గారి స్ఫూర్తిని స్మరించుకుంటూ, తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆయన ఆదర్శాలను ప్రచారం చేయడం అవసరమని నేతలు పిలుపునిచ్చారు.

గణేష్ ఉత్సవాల సందర్భంగా 5000 వేల రూపాయల చందా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్సగోని నర్సింహ

రిపోర్టర్ కృష్ణ సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 09.(నిజం చెపుతాం)

సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో కొత్త కాలానికి చెందిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ పండుగ సంధ్భంగా గణనాధుని మండపంలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా గణేష్ యూత్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్సగోనీ నర్సింహ 5000/– వేల రూపాయల చందా రాయడం జరిగింది.అనంతరం నర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మెన్ లింగంపల్లి వెంకన్న,మెరుగు నాగేంద్రబాబు,మెరుగు గిరి, పర్సగొని యాదగిరి, గణేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ప్రకాష్ నగర్ వరద బాధితుల సహాయార్థం 30 వేల రూపాయలు

వ్యవసాయ శాఖమంత్రి కుమారుడు తుమ్మల యుగంధర్ కు అందించడం జరిగినది.

యారవ సురేష్ చౌదరి స్వచ్ఛందంగా ఫోన్ పే గూగుల్ పే ద్వారా వసూలు చేసి ఇవ్వటం జరిగింది.

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల 9(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల సోషల్ మీడియా అధినేత యారవ సురేష్ చౌదరి ఆధ్వర్యంలో ఫోన్ పే గూగుల్ పే ద్వారా ఖమ్మం వరద బాధితులకు 30000 రూపాయలు వసూలు చేసిఖమ్మం ప్రకాష్ నగర్ వరద బాధితులకు మన ఫోన్ పే గూగుల్ పే ద్వారా వచ్చినటువంటి అమౌంట్ ని ఈరోజు ఖమ్మం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగేందర్ ని కలిసి ఫోన్ పే గూగుల్ పే ద్వారా వచ్చినటువంటి 30 వేల రూపాయలను ఈరోజు ఖమ్మంలో మినిస్టర్ ఆఫీస్ లో, ప్రకాష్ నగర్ కౌన్సిలర్ కొప్పెర ఉపేందర్ కలిసి ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. పేరబోయిన యామిని వీరయ్య.యారవ సురేష్ , దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, ఈగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం ప్రకాష్ నగర్ వరద బాధితుల సాయర్థం ఫోన్ పే గూగుల్ పే ద్వారా 30 వేల రూపాయల అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేయడం జరిగింది.

బెల్ట్ షాపులు రద్దు చేయాలని నియంత్రణ ర్యాలీ

మునుగోడు సెప్టెంబర్ 09 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రంలోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బెల్ట్ షాపుల నియంత్రణ పై మునుగోడు పట్టణ కేంద్రంలో ర్యాలీ.బెల్టు షాపు వద్దు అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు ర్యాలీ లో పాల్గొన్న పోలీసులు, మునుగోడు పట్టణ ప్రజలు బెల్ట్ షాప్ యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించిన మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

గరిక మాలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు

రాజపేట,సెప్టెంబర్ 9(నిజంచెపుతాం)రాజపేట పట్టణ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల విఘ్నేశ్వరునికి సోమవారం గరికమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్ఛారణాలు చేయగా జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పల రమేష్,స్వప్న దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుడమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు,పెద్ది సంతోష్, నంగునూరు జగదాంబ, చిన్నం సుజాత తదితరులు పాల్గొన్నారు. పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమం జరిగింది.

ఘనంగా సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యమని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాశ్ నాయక్ అన్నారు.సోమవారం మిర్యాలగూడ కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు దీరావత్ మోహన్ నాయక్,దీరావత్ ఠాగూర్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ నాయక్ మాట్లాడుతూ సంఘ వ్యవస్థపాక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర ఇంచార్జ్ మాలోతు సైదా నాయక్ నాయకత్వంలో అనేక గిరిజన సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. అలాగే పదేళ్లుగా సేవాలాల్ సేన సాధించిన విజయాలను గుర్తు చేశారు. లి500జనాభా కలిగిన ప్రతి తండాను ప్రత్యేక గ్రామపంచాయితీలుగా గత ప్రభుత్వం ప్రకటించడం సేవాలాల్ సేన ప్రధాన విజయమని, అలాగే గిరిజన రిజర్వేషన్ ను 10 శాతం పెరగడం కూడా సేవాలాల్ సేన సాధించిన విజయమన్నారు. పొడుకు తోడు కార్యక్రమం ద్వారా పోడు భూములకు పెట్టాలిప్పియ్యడం కూడా సేవాలాల్ సేన విజయంలో అంతర్భాగమని ఆయన గుర్తు చేశారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం వంటి కీలక విజయాల్లో సేవాలాల్ సేన ప్రధాన భూమిక పోషించిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవాలాల్ సేన అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, గిరిజన మహిళలపై నిత్యం ఏదో ఒక చోట దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం అరికట్టాలని, ప్రత్యేక చట్టం తీసుకొచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ప్రత్యేక ఎస్టీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు దారిమళ్లకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.సీఎంఓ పేషిలో ఓ గిరిజన అధికారిని నియమిస్తే గిరిజనుల సమస్యలు నేరుగా తీసుకెళ్లే అవకాశాలున్నాయాన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు దినం ప్రకటించి గతంలో కేటాయించిన నిధులకు బదులుగా రెట్టింపు నిధులను కేటాయించి మండల కేంద్రాలలో కూడా జయంతిని నిర్వహించుకునేలా ఆర్డర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా నాయకులు సచిన్ నాయక్,నాగు నాయక్,శ్రీను నాయక్,వెంకటేష్ నాయక్,నరేష్,రాజేందర్, దినేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భద్రతా చర్యలు బలంగా ఉండాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్)

దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పవర్ ప్లాంట్ లో చోరీ జరగడం ఇది రెండవ సారి భద్రత కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారు.. దీనికి కారణం అయిన ప్రతిఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము .. అలాగే మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు బలంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.. ఇది ప్రభుత్వం ఖజానా అంటే ప్రజలది ప్రజల ధనాన్ని దొచ్చుకోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులది అంటే మనదే.. గత పాలనలో జరిగిన పొరపాట్లను జరగకుండా. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు.. మరో సారి ఇలాంటి ఘటనలు జరిగితే ప్రతిఒక్కరిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఎస్ సి, ఇతర ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

ఘనంగా అమరజీవి కామ్రేడ్ కోళ్ల కిషన్ వర్ధంతి

ఆలేరు సెప్టెంబర్ 9 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో సోమవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామ్రేడ్ కోళ్ల కిషన్ 20వ వర్ధంతి సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు సిపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ ఈ ప్రాంతానికి తాగునీరు సాగునీరు గంధమల్ల చిరుధార వస్తదని గోదావరి నది జలాలను ఈ ప్రాంతానికి రప్పించాలని అఖిలపక్షం పెట్టి అనేక పోరాటాలు చేసిన నాయకుడు గొప్ప మనసున్న మహారాజు భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో ప్రధాన పాత్ర పోషించి ఆనాడు ఉన్న బ్రిటిష్ సామ్రాజ దేశాన్ని వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు కామ్రేడ్ కోళ్ల కృష్ణ ఆరుట్ల దంపతుల అడుగుజాడలో చెన్నారెడ్డి,రావి నారాయణరెడ్డి అడుగుజాడలలో పని చేసిన నాయకుడు కామ్రేడ్ కోళ్ల కిషన్ అని ఆయన కొలనుపాక గ్రామ సభలలో మాట్లాడితే అధికారులకు ఆఫీసర్లకు చల్ల చెమటలు కొట్టేతట్టు ప్రసంగం ఇచ్చేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్, చిరంజీవి,మహేందర్,బర్ల ప్రశాంత్,పొన్నబోయిన రవి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరోనా కష్టకాలంలో గ్రామాలకు బస్సులు బందు పెట్టినారు మళ్లీ పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించండి

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 9 నిజం చెపుతాం:

కరోనా కష్టకాలంలో మారుమూల గ్రామాలకు బస్సులు బంద్ పెట్టినారు మళ్లీ పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించండి గ్రామాలకు రోడ్డు బాగున్న సింగిల్ బస్సు కూడా రావట్లేదని పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ మారుమూల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతములో సూర్యాపేట నుండి లింగాలకు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యం ఉండేది, సూర్యాపేట నుండి మాచారం మీదుగా అనిరెడ్డిగూడెం, నూర్జాన్పేట, గూడెపుకుంట, గాజుల మల్కాపురం, చిదేళ్ల, తంగేళ్లగూడెం, చెట్ల ముకుందాపురం, వరకు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం బస్సు సౌకర్యము ఉండేది కరోనా కష్టకాలము లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు బస్సులు మారుమూల గ్రామాలకు వచ్చే బస్సు సౌకర్యాన్ని నిలిపి వేసినారు తిరిగి రోడ్డు రవాణా సంస్థ వారు బస్సులను పునరుద్దించకపోవడం వలన మారుమూల గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అవసరాల కొరకు సూర్యాపేట జిల్లా కేంద్రానికి కలెక్టర్ ఆఫీస్ కు, ఎమర్జెన్సీగా హాస్పటల్ కు వెళ్లే వారికి, విద్యను అభ్యసించడానికి విద్యార్థులు వెళ్లడానికి, పలు రకాల అవసరాల కొరకు సూర్యాపేట పట్టణానికి వెళ్లాలంటే వివిధ గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడవలసి వస్తున్నది గనుక మళ్లీ మారుమూల గ్రామాలకు ప్రభుత్వం వారు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వ అధికారులను ప్రజాప్రతినిధులను కోరుకుంటున్నారు.

తెలంగాణ ఆత్మాభిమాన భావుటా - కాళోజి.

నెరేడుచెర్ల: సెప్టెంబర్ 9 నిజం చెపుతాం న్యూస్:

పద్మ విభూషణ్" "తెలంగాణ వైతాళికుడు" ప్రజాకవి కాళోజి నారాయణరావుగారి జయంతి మహోత్సవాన్ని "తెలంగాణభాష దినోత్సవం" ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలను వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషకు యాసకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చినటువంటి మహోన్నతవ్యక్తి కవిగాయకుడు కాళోజి అని కొనియాడారు. "పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది" అనేది కాళోజీ జీవితానికి సరిపోతుందని కొనియాడారు. "నా గొడవ" రచన ద్వారా ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి సమాజాన్ని చైతన్య పరిచిన గొప్ప అభ్యుదయవాది కాళోజీ అని ప్రధానోపాధ్యాయులు బట్టు మధు కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, నరసింహారావు, మాధవి, నాగమణి ,అశ్రున్, వెంకటేశ్వర్లు భానుమతి ,బికోజి, రామమూర్తి, బాలు శ్రీనివాస్ రెడ్డి ,లాల్ సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

షీ టీమ్స్ టి సేఫ్ యాప్ నూతన చట్టాలపై అవగాహన సదస్సు

కోదాడ, సెప్టెంబర్ 09(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సూర్యపేట షీ టీం ఎస్ఐ నీలిమ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ నీలిమ, ఆసుపత్రి నందు సేవలు అందించే మహిళా సిబ్బందికి నూతనంగా ప్రవేశెట్టిన చట్టాల గురించి షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ మరియు టి సేఫ్ యాప్ ను ప్రతి మహిళ సెల్ లో టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమంనకు షీ టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులపై క్రిమినల్ చర్యలు లేనట్లేనా??

జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ జర్నలిస్టులపై విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హౌసింగ్ సొసైటీ సభ్యుల డిమాండ్

హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్9 నిజం చెపుతాం

59 జీవో ముసుగులో తప్పుడు పత్రాలతో ప్రభుత్వ ఆస్తులను అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఎస్పీ శరత్ చంద్రపవార్ లకు సోమవారం పిర్యాదు చేసిన జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటి సభ్యులు....

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులను మేనేజ్ చేసి జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన రూ 10 కోట్ల విలువ గల ప్రభుత్వ క్వార్టర్స్ ను గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఎనిమిది మంది జర్నలిస్టులు...59 జీవోను అడ్డం పెట్టుకుని నకిలీ మున్సిపల్ బిల్లులు, తప్పుడు ఇంటి నెంబర్లు సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్నే బురిడీ కొట్టించిన జాదుగాళు ళ్ళు...ఇరిగేషన్ శాఖకు సంబందం లేకుండానే రికార్డులు తారు మారు చేసిన మాయగాళ్ళుజర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆందోళనతో అక్రమ క్రమబద్ధీకరణ చేసుకున్న రిజిస్ట్రేషన్ లు రద్దు చేసినట్టు ప్రకటన చేసిన జిల్లా అధికారులు...

ఇతర జిల్లాలో ఇదే ఇష్యూ లో నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్ కు పంపిన అధికారులునల్గొండ జిల్లాలో ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు చేయని సంబంధిత శాఖ అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోలేదని గుసగుసలాడుతున్నారు.పవిత్ర వృత్తిలో ఉండి, జర్నలిజానికే మచ్చ తెచ్చిన అక్రమార్కులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్,ఎస్పీ లకు పిర్యాదు చేసిన జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులుఅక్రమాలకు పాల్పడ్డ ఆ ఎనిమిది మంది జర్నలిస్టుల లిస్ట్

1..జిల్లెపల్లి దత్తురెడ్డి, ఈనాడు పత్రిక బ్యూరో చీఫ్, నల్గొండ జిల్లా (తన భినామీ బడా బిల్డర్ మామిళ్ల రామంజన్ రెడ్డి పేరుతో ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు)2. మర్రి మహేందర్ రెడ్డి, నమస్తే తెలంగాణ పత్రిక బ్యూరో చీఫ్, నల్గొండ జిల్లా 3. బూర రాము, టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్,నల్గొండ జిల్లా 4. ముప్ప రేవన్ రెడ్డి, టీవీ9 స్టాఫ్ రిపోర్టర్, నల్గొండ జిల్లా 5. నారబోయిన క్రాంతి, క్రాంతి పోస్ట్ అనే యూట్యూబ్ ఛానెల్ అధినేత 6. బోయపల్లి రమేష్, ఆర్ టి వి స్టాఫ్ రిపోర్టర్, నల్గొండ జిల్లా 7. మారబోయిన మధుసుధన్, నాటి ఆంధ్రజ్యోతి దినపత్రిక బ్యూరో చీఫ్ (ప్రస్తుతం తెలంగాణ డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క్ పిఆర్వో) 8. పసుపులేటి కిరణ్ కుమార్, వెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్, నల్గొండ జిల్లా లో పైన సంబంధించిన జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు అవినీతికి పాల్పడినప్పటికీ వివిధ పత్రిక, చానల్లో నేటి వరకు యాజమాన్యాల్లో పనిచేస్తున్నారు కావున వీరిపై జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార కేంద్ర అధికారులు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, పత్రికా ఛానల్ సంస్థ నుండి తొలగించాలని హౌసింగ్ సొసైటీ సభ్యులు, మేధావులు కోరుతున్నారు.

శ్రీవాణి లో షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

ఎస్పై రవీందర్.

నేరేడుచర్ల సెప్టెంబర్ 9 నిజం చెపుతాం న్యూస్:

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఎస్పై రవీందర్ పట్టణంలోని శ్రీవాణి లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.లి

%ూ×% రవీందర్ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో షి టీమ్స్ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, %ూవీ% కార్డ్ వివరాలు, %ూూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే లికాలేజి లో హాస్టళు ్ల మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్లి8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. "టీ సేఫ్" యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ణూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు లిఈ కార్యక్రమం నందు శ్రీవాణి హై స్కూల్ ప్రిన్సిపల్ సీతారాంరెడ్డి, పోలీస్ సిబ్బంది %ూూ×% సైదులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, నాగార్జున,చారి, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మార్క్సిస్టు మావోపాధ్యాయుడు కామ్రేడ్ మావో ఆశయాలను సాధిద్దాం. సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసి

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 9 నిజం చెపుతా%శీ% న్యూస్

మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 48 వ వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో అమరవీరుల స్థూపం ముందు కామ్రేడ్ మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి .రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరు అన్నారు .చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగింది అని అన్నారు .చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నాడు అని అన్నారు. చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిల్చున్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత కూడా సాంస్కృతిక విప్లవాన్నీ కి పిలుపునిచ్చారు. పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించుట తీవ్ర కృషి చేశారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలు సుపరిచితం ఆయన అని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, చీమల సోమయ్య, ముండ్ల మల్లయ్య,యలమకంటి సత్తయ్య, పులుసు రాములు, కట్ట సేనారెడ్డి,యలమకంటి దినేష్, జటంగి శేఖర్, దశరథ, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

వరద బాధితులకు సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతి నిధి)9- సెప్టెంబర్ గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం పాత రెడ్డిపాలెం గ్రామంలో.. సోమవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 250 మంది వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరద తగ్గుముఖం పట్టిన వెంటనే నష్టం అంచనా వేయించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ను కలిసిన పొన్నూరు మున్సిపల్ కమిషనర్

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)9- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, కలెక్టర్ నాగలక్ష్మి ని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రధానంగా శానిటేషన్, త్రాగునీరు పై దృష్టి సారించాలని కమిషనర్ రమేష్ బాబుకు కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. పొన్నూరు పట్టణం లోని పలు విషయాలపై చర్చించినట్లు సమాచారం.

14వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)9- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, కొండూరు పట్టణంలోని నిడుబ్రోలు 14వ వార్డు లో సోమవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు. వార్డులో కచ్చా డ్రైన్లు పూడికతీతను పరిశీలిం చారు. వార్డులో శానిటేషన్ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికపై చేయాలని వార్డు శానిటరీ సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వెళ్లి హెల్త్ సర్వే చేయాలని ఆరోగ్య సిబ్బంది ఆదేశించారు. వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

భారీ వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తాం

నిజం న్యూస్ గూడెం కొత్త మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా(సెప్టెంబర్ 9)

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరీ పంటపొలాలు తీవ్రంగా నష్టపోయారని గూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన స్థానిక రింతాడ పంచాయితీలో గలా కొర్రపల్లి,మర్రిపాలెం, పనసలొద్ది గ్రామాలను సందర్శించి అక్కడ రైతులతో క్షేత్రస్థాయి పర్యటన చేశారు.ప్రభుత్వం ప్రకటన చేసినట్టుగా గిరిజన రైతులకు నష్ట పరిహారం చెల్లింపు విషయమై అధికారుల బృందం తో పర్యటిస్తూ నివేదిక ఆధారంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరారు.గిరిజన రైతులు వరి సాగుచేసే విధానం విలక్షణంగా వుంటుందని వాణిజ్యపరమైన ఆలోచనతో సాగు చేపట్టే ఆలోచన గిరిజన రైతులకు వుండదని కేవలం సంవత్సరానికి కుటుంబం తిండి అవసరాలకు తగినంతలో సాగు చేస్తారని స్థానిక వ్యవసాయ విధానం వారి సహజ మనుగడకు ఒక గొప్ప సంబంధాన్ని కలిగవుంటుందన్నారు ఇటువంటి బారి వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నష్టపరిహారం చెల్లిస్తారనే విషయం కూడా తెలియని గిరిజన రైతులున్నారని,గతంలో హుద్ హుద్,లైలా వంటి తుపాన్ కారణంగా అప్పట్లో నష్టపోయిన గిరిజన రైతులకు పంటనష్టం పరిహారం చెల్లింపు విషయంలో అప్పటి తుపాన్లు చేసిన నష్టం కంటే అప్పటి అధికార యంత్రాంగం చేసిన నష్టమే ఎక్కువన్నారు.ఈ సారైన నష్టపోయిన గిరిజన రైతులకు,కొండచరియలు విరిగిపడి గృహ సముదాయాలు కోల్పోయి మరణించిన వారికి కూడా సత్వర న్యాయం చేయాలని అధికారులకు కోరుతున్నామన్నారు ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని గూడెం మండలం లో అత్యధిక నష్టం జరిగిందనే విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కూడా తమవంతుగా లేఖ ద్వారా జరిగిన నష్టం తీవ్రత తెలియజేశమన్నారు.

పురిటి నొప్పులతో వాగు దాటతున్న నిండు గర్భిణీ

సాహసం చేసిన మొండిగడ్డ గ్రామస్తులు సకాలంలో ఆసుపత్రికి తరలింపు.

నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి సెప్టెంబర్ 9

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గత రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో భారీ ఎత్తున కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి ఈ నేపథ్యంలో గూడెం కొత్త వీధి మండలం గ్రామానికి చెందిన కందుల శాంతికి పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి అయితే ఆ గ్రామానికి సమీపంలో ఉన్న జెర్రెల వంతెన వద్ద వాగు తీవ్ర ప్రమాదక స్థాయిలో ప్రవహిస్తుంది వాగు దాటితే గాని గర్భిణీ స్త్రీని ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్ళడానికి కుదరదు అయితే వాగు వైపు అంబులెన్స్ వచ్చి ఉన్న వాగు దాటించడానికి ఏమి చేయాలో తెలియని పరిస్థితి అయితే గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా అటువైపు అంబులెన్స్ కి ఇటువైపు జీపుకి తాడు కట్టి అతి కష్టం మీద గర్భిణీ స్త్రీ కందుల శాంతిని వాగు దాటించి చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు మారుమూల ప్రాంతంలో ప్రజలు సరైన బ్రిడ్జిలు లేక వాగులపై ప్రమాదకర పరిస్థితులలో ఎలా ప్రయాణం చేస్తున్నారో అన్నది ఈ సంఘటన బట్టి తెలుస్తుంది ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని మారుమూల ప్రాంతాలలో వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా వినాయకుడు అనుపు ఉత్సవం

పార్వతీపురం సెప్టెంబరు 9(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మున్సిపల్ పరిధి లో చర్చి వీధి వివేక్ కాలనీ మున్సిపల్ పార్క్ లో వివేక్ కాలనీ ఏక్టివ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ది వినాయక మూడు రోజులుగా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ రోజు సాయంత్రం నారాయణ స్తోత్రములు పటిస్తూ సోమవారం రాత్రి అనుపు కార్యక్రమం తో ఉత్సవాలు ముగించినట్లు అధ్యక్షుడు డాక్టర్ నగేష్ రెడ్డి మరియు కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో చర్చివీధి లో పలు కాలనీ లో ఊరేగింపు గా కొనసాగించి నృత్య ప్రదర్శనలు, వాయిద్యం, తీన్ మార్ లతో కుర్ర కారు డాన్స్ లతో స్వామి వారిని దర్శించుకుని కాలనీ ప్రజలు ఆశీస్సులు పొందడానికి స్వామి వారు కరుణ కటాక్షం ప్రసాదించలని కోరారు. స్వామి వారి నైవేద్య లడ్డు కడప కు చెందిన యశ్వంత్ రెడ్డి వేలంపాటలో 4200 రూపాయలకు పాడుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు డా నగేష్ రెడ్డి, కార్యదర్శి రమేష్ సభ్యులు గౌతమ్ రెడ్డి,రాజు,రవి, కాలిదాస్ ,సుబ్బు,నాయుడు,జగన్, బాబ్జీ తదితరులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

గూడెం కొత్తవీధి మండలం లో పర్యటించనున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి

నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి (సెప్టెంబర్ 9)

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జరిగిన తీవ్ర నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గూడెం కొత్త వీధి మండలంలోని పలు ప్రాంతాలలో మంగళవారం పర్యటించనున్నారు ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాలతో గూడెం కొత్త వీధి మండలంలోని పలు గ్రామాలలో ఇండ్ల కూలివేత వరి పంట కు నష్టం కొండవాలు ప్రాంతాలలో గిరిజనుల ఇబ్బందులు వంటి అనేక సంఘటనలు జరిగిన నేపథ్యంలో స్పందించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో పర్యటించి తీవ్రంగా నష్టపోయిన గిరిజనులను పరామర్శించి వారికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటించనున్నారు.

ఖమ్మం వరద బాధితులకు ఆర్థిక సాయం

వరద బాధితులకు రూ. 30000 ఆర్థిక సాయం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 నిజం చెపుతాం న్యూస్ బీఇటీవల కురిసిన భారీ వ ర్షంతో మంపు ప్రాంతానికి గురైన ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రకాష్ నగర్ నివసిస్తున్న వారిని ఆదుకోవడం కోసం నేరేడుచర్ల పట్టణానికి చెందిన యారవ సురేష్ ఆధ్వర్యంలో ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సేకరించిన రూ.30వేల నగదును సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగేందర్ కు ఖమ్మంలోని మంత్రి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడానికి స్పంధించిన ప్రతి ఒక్కరికి ధన్యావదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రకాష్ నగర్ కౌన్సిలర్ ఉపేందర్ ,పేరబోయిన వీరయ్య, దొంతి రెడ్డి వెంకట్ రమణారెడ్డి, ఈగల సతీష్ తదితరులు ఉన్నారు.

సోమారం అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహోత్సవం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలోని సోమారం అంగన్వాడీ-3 కేంద్రంలో సోమవారం పోషన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల కు ప్రతి నిత్యం పోషకాలతో కూడిన ఆహారం, చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంధ్య, ఆయా రత్న, గర్భిణీలు, బాలింతలు, గ్రామ పెద్దలు ఉన్నారు.

శ్రీ సాయి అపార్ట్మెంట్ లోగణపతి మండపం వద్ద అన్నదానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 నిజం చెపుతాం న్యూస్: గణపతి నవరాత్రుల ఉత్ సవాల సందర్భం గా మూడవరోజు సోమవారం నేరేడుచర్లలో పద్మావతి నగర్లోని శ్రీసాయి - అపార్ట్మెంట్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అ న్నదానాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్ రకాష్, కమీషర్ యడవల్లి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి. మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, అపార్ట్మెంట్ సభ్యులు గోపాల్ రెడ్డి, , శ్రీరాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సైదిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, మాధవ రెడ్డి తదితరులు ఉన్నారు.

నెరేడుచెర్ల 6 అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహోత్సవం.

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లో అంగన్వాడీ-6 కేంద్రంలో పోషన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల కు ప్రతి నిత్యం పోషకాలతో కూడిన ఆహారం, చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాల్లురి సాయి వార్డు ఆఫీసర్ కె, గోపీనాద్, ఏఎన్ఎంలు సునీత ఆశ వర్కర్ ఎశోద , ఆర్పీలు నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్ వై సరిత ఆయా పద్మ మరియు గర్భిణీలు, బాలింతలు అదేవిధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు తల్లులు పిల్లలు ఫ్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నవరాత్రి శాంతి సంఘ సమావేశాన్ని నిర్వహించిన మద్దిరాల పోలీస్

మద్దిరాల సెప్టెంబర్ 9 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా... మద్దిరాల

గణేష్ ఉత్సవాల సందర్భంగా ఈరోజు మద్దిరాల పోలీస్ వారి ఆధ్వర్యంలో శాంతి సంఘ సమావేశాన్ని పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి తుంగతుర్తి సిఐ డి శ్రీను నాయక్ హాజరయ్యారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన నియమాలను వివరించారు ముఖ్యంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉదయం 05:30 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే భక్తి పాటలతో సౌండ్ పెట్టుకోవలసి ఉంటుంది అలాగే గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు మరియు నిమజ్జనం రోజు అందరూ కూడా వారి యొక్క లోకల్ చెరువులనే నిమజ్జనం చేసే విధంగా సూచనలు చేయడం జరిగింది మద్యపానానికి దూరంగా ఉంటూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని అందరూ కూడా సామరస్యంగా ఉత్సవాలు జరుపుకోవాలని అలాగే నిమజ్జనం రోజు.. డీజే వాడకుండా చిన్నచిన్న సౌండ్ బాక్సులు మాత్రమే వాడుకుని నిమజ్జన శోభాయాత్రలు జరుపుకోవాలని తగుచూచనలు చేశారు. అందరూ కూడా శాంతిభద్రతలకు విగాథం కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండల ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై వీరన్న తోపాటు సిబ్బంది మండల గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు హిందూ ముస్లిం క్రిస్టియన్లు తదితరులు పాల్గొన్నారు

కొండచరియలు విరిగిపడి చట్రపల్లి గ్రామంలో జరిగిన విషాద ఘటన పై ఐటీడీఏ పిఓ బృందం

ఐటీడీఏ పీఓ అభిషేక్, మరియు మండల అన్ని కార్యాలయాల అధికారులు ఘటన స్థల సమీపానికి

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం (సెప్టెంబర్ 9) గూడెం కొత్తవిది మండలం లో గాలికొండ పంచాయితీ చట్రపల్లి గ్రామంలో మూడు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలు కారణంగా రాత్రి సమయంలో కొండ చరియలు విరిగిపడి ఊరు మీదకి రావడంతో ఒక మహిళ మృతి చెందగా మరో ముగ్గురు గాయాలతో బయటపడిన విషాద ఘటన మృతి చెందిన మహిళకు ఐదు లక్షల నష్టపరిహారం ప్రకటించిన జిల్లా కలెక్టర్, ఘటన స్థలా సమీపానికి పాడేరు ఐ టి డిఎ,పి ఓ , బృందం మరియు జికే విధి మండల అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది హుటా హుటిక ఘటన స్థల సమీపానికి వెళ్ళడం జరిగింది. కానీ ప్రధాన రహదారి లో మొత్తం మూడు కల్వర్టు లు పూర్తిగా కొట్టుకో పోవడం వల్ల. నడక దారిన చేరుకునే పరిస్థితి కూడా ప్రస్తుతానికి లేకపోవడం వల్ల అధికారులు అందరూ అక్కడే ఉండి . పీఓ ను అక్కడ అధికారులు పరిస్థితిని వివరించడం జరిగింది. ఇప్పటి కిప్పుడు వెళ్ళే పరిస్థితి లేదు కాబట్టి చట్రపల్లి ప్రజలను అలాగే ఇంకా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న గ్రామాలను అప్రమత్రం చేసి ప్రజలను సప్పర్ల స్కూల్లో చేర్చవలసిందిగా . వెంటనే పిఓ అభిషేక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఇప్పటికిప్పుడు రోడ్లు పూడ్చే పరిస్థితి లేదు కాబట్టి ప్రజలందరినీ అప్రమత్తం చేయండి అని పి ఓ అధికారులకు ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జీకే విధి ఎస్సై అప్పల సూరి, పోలీస్ సిబ్బంది,జీకే విధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, అలాగే రెవెన్యూ సిబ్బంది, తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు, ఆర్ఐలు, అలాగే ఉమ్మడి కూటమి నాయకులు, పాల్గొన్నారు

చట్రాపల్లి గ్రామస్తులకు పునరావాసం ఏర్పాట్లు

ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జి.కె. వీధి (సెప్టెంబరు 9:)మండలంలోని చట్రాపల్లి

గ్రామస్తులకు పురావాస ఏర్పాట్లు చేస్తున్నామని ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. సోమవారం జి. కె. వీధి మండలంలో పర్యటించి గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లు కల్వర్టులను పరిశీలించారు. చట్రాపల్లి గ్రామానికి వెళ్లాలని ప్రయత్నించిన పి. ఓకు రహదారి మార్గం లేదని అధికారులు చెప్పడంతో గ్రామస్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. చిట్రాపల్లి గ్రామంలో 30 కుటుంబాలు 120 మంది జనాభా ఉన్నారని రెవెన్యూ అధికారులు పి. ఓ దృష్టికి తీసుకుని వచ్చారు. చట్రాపల్లి గ్రామస్తులను సప్పర్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అందరకి భోజన వసతి సదుపాయాలు కల్పించాలని చెప్పారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను రెవెన్యూ అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వైద్య సేవలు అవసరమైన వారికి సప్పర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని సూచించారు. సంపంగి గొంది, లంకపాకలు గ్రామాల వరకు పర్యటించి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. జాతీయ రహదారి అధికారుల సహాయం తీసుకుని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లంకపాకలు గ్రామం వద్ద కల్వర్టు దగ్గర బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారుల పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారుతో మాట్లాడే రహదారుల మరమ్మతులకు సహకారం అందించాలని అన్నారు. రింతాడ గ్రామం వద్ద వర్షాలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ డి. ఇ చాణక్యరావు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్రపల్లి కొండ చరియల ప్రాంతాన్ని పరిశీలించిన మండల వైస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు

నిజం న్యూస్ గూడెం కొత్తవీధి అల్లురి జిల్లా(సెప్టెంబర్ 9)

గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ పరిధి చట్రపల్లి గ్రామంలో జరిగిన ఘటన సందర్భంగా కొండ చరియలు విరిగి పడి ముగ్గురు గాయాలు ఒకరు మృతి చెందారనీ విషయం తెలుసుకున్న మండల జీకే వీధి మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ బోయిన కుమారి ,వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ ఛట్రపల్లి గ్రామంలో పర్యటించి గ్రామస్తుల ద్వారా అన్ని విషయలు అడిగి తెలుసుకోవడం ,కొండ చరియలు ప్రాంతాన్ని అంతట పరిశీలించుట జరిగిందన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఆ కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకునేలా ప్రతిపాదనలు పంపిస్తామని ఆ కుటుంబాల్ని పర మర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు ,వైసీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మానవుడు తప్పిదమే పర్యావరణానికి పోట్లు..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పార్వతీపురం సెప్టెంబరు9 (నిజం చెపుతాం ప్రతినిధి) : దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అన్నాడు మహాకవి గురజాడ. ఈ ధరిత్రి అంటే మనుషులే కాదు, జంతువులు, పశువులు, పక్షులు, మొక్కలు, చెట్లు, జీవ, నిర్జీవ పదార్థాల సమాహారం. దీనినే పర్యావరణం అంటారు. మానవజాతి సుఖంగా బ్రతకాలంటే ప్రకృతి సమతుల్యతను ఖచ్చితంగా కాపాడుకోవలసిన అవసరము మానవజాతికి ఉన్నది. లేకపోతే, మానవజాతి మనుగడ ప్రశ్నార్థకమే?పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత మానవుడు పై ఎంత ఐన ఉంది అని చెప్పుకోవాలి. అలాంటి మానవులు ఉన్న చెట్లను నరికి, ఉన్న చెరువులను నాశనం చేస్తూ పర్యావరణాన్ని భంగం కలిగిస్తున్నాడు. ఒక ప్రక్క ఎండపోటు, మరో వైపు విస్తారంగా కురుస్తున్న వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రకృతి కాలమాన ప్రకారం ఎండాకాలంలో 3 నెలలు మాత్రమే ఉండాల్సిన ప్రజలు, సంవత్సరానికి 10 నెలలు సూర్యరశ్మితో అంటకాగవలసి వస్తుంది. కారణం.. వాతావరణంలో 'కార్బన్ డైయాక్సిడ్' ఉండవలసిన దానికంటే అధికంగా ఉండటం. ఒక చెట్టు సంవత్సరానికి 260 పౌండ్ల ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుంది. ఆక్సిజన్ అంటే ప్రాణవాయువు గదా! అందుకే "వృక్షో రక్షిత రక్షితః" అన్నారు. కానీ ఉన్న చెట్లు ను నాశనం చేస్తున్నారు.

టెక్నాలజీ రోజు రోజు కి అభివృద్ధి చెందడం వల్ల, ప్లాస్టిక్ వస్తువులు వాడకం విపరీతంగా ఉండటం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే గాలి, నీరు, ఆహారం ప్రతిథి కాలుష్యం కోరల్లో చిక్కుకొని అంతు చిక్కని వింతా రోగాలను కొని తెచ్చుకుంటున్నాము. రోజూ రోజు కి టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో మానవుడు కి కష్ట పడే పని లేకపోయింది. మానవుడు చేసిన తప్పిదం వల్లనే పర్యావరణ కి పోట్లు పడుతుంది. ఉన్న చెరువులు కబ్జాలకు గురై వర్షపు నీరు ఎక్కడ నిల్వ ఉండాలో తేలిక పొంగి ఇళ్లలను ముంచి చేస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్న చెట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతి మానవుడు పై ఉన్నది. చెరువులు ను నాశనం చేయకుండా అభివృద్ధి చేసుకోవాలని లేదంటే పర్యావరణ కి కోపం వస్తే ఈ భూమి మీద మానవులు ఉండకుండా చేస్తుంది. ఉన్న చెట్లను కాపాడండి. వీలైతే చెట్లను నాటండి. భూగర్భ జలాల్లో నీటిని నిల్వ ఉంచండి. చెరువులను రక్షించండి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడండి.

జంఝావతి ప్రాజెక్ట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం, సెప్టెంబరు 9 (నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో భారీ వర్షాలు పడే హెచ్చరికల నేపథ్యంలో జంఝావతి ప్రాజెక్ట్ వద్ద నీటి ప్రవాహం ఉధృతి, ప్రస్తుత నీటి స్థాయిలను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. కొమరాడ మండలంలోని జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా జంఝావతి ప్రాజెక్ట్ , లాబేసు - పూర్ణ పాడు వంతెన నిర్మాణం, కల్లి కోట వద్ద ఇసుక రీచ్ ను సోమవారం పరిశీలించారు. జంఝావతి ప్రాజెక్టు వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒడిషాతో అంతర్ రాష్ట్ర అంశాలు కారణంగా ప్రాజెక్ట్ పూర్తి కావడానికి జాప్యం జరుగుతోందని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. రివర్ గ్యాప్ లో రబ్బర్ డ్యామ్ అమర్చినట్లు తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని రబ్బర్ డాం డ్యామేజ్ కాకుండా ముందుజాగ్రత్తగా మూసివేసినట్లు తెలిపారు. వాతావరణం సాధారణ పరిస్థితికి వచ్చిన వెంటనే రబ్బర్ డ్యామ్ పెంచి కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని వెల్లడించారు. జంఝావతి నది సుమారు నాలుగు కిలోమీటర్ల మేరకు ప్రవహించి నాగావళి నది లోకి కలుస్తుందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. స్పిల్ వే పనులు పూర్తి, తదితర అంశాలను

కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

లాబేసు - పూర్ణ పాడు వంతెన పరిశీలన

కొమరాడ మండలంలోని లాబేసు - పూర్ణ పాడు వంతెనను ప్రస్తుత పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఎ .శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. ప్రస్తుతానికి జరిగిన వంతెన నిర్మాణం పనులు గురించి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించి ఆరా తీశారు. వంతెన నిర్మాణం పనుల్లో భాగంగా మొత్తం 12 స్లాబ్ లతో నిర్మాణ పనులు పూర్తికావల్సి ఉండగా ఏడు స్లాబులు పూర్తి అయ్యాయని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఇరువైపులా గ్రామ ప్రజల రాకపోకలు సాగేలా వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. వర్షా కాలంలో పనులు నిర్వహించేందుకు వీలులేనందున వంతెన నిర్మాణం పూర్తికి పక్కా అంచనాలతో చర్యలు చేపట్టాలని సూచించారు. వంతెన సిద్ధమైతే గ్రామ రహదారులు, అప్రోచ్ రోడ్డు లను విశాలంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని హై రిస్క్ గర్భిణీలు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ఆరా తీశారు. జ్వరాలు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ను తప్పకుండా పాటించాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అక్కడ నుంచి మండలంలోని కల్లికోట ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. హేమలత, జంఝావతి ప్రొజెక్ట్ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్.జగదీశ్వరరావు, డి ఈ ఏ.దిల్లేశ్వర రావు, జే ఈ అభిషేక్ వర్మ, తాసిల్దార్ రమేష్ కుమార్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి పి.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు ఆధ్వర్యంలో ముంపు లంక గ్రామాల బాధితులకు సరుకుల పంపిణీ

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)9- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు రోటరీ ఆపద్బంధు కార్యక్రమంలో భాగంగా రోటరీ 3150 ఆధ్వర్యంలో ఇటీవల అకాల వర్షాలకు ముంపుకు గురైన లంక గ్రామాల బాధితులకు రూ 15 లక్షల విలువ చేసే 1600 మందికి నిత్యావసరాల కిట్లను సోమవారం అందజేయడం జరిగింది.. రోటరీ 3150 పరిధిలోని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు ద్వారా 100 కిట్లు అందజేయగా పలు క్లబ్బుల ద్వారా సేకరించిన 1600 కిట్లను వరద ముంపు బాధితులకు అందజేయడం జరిగిందని రోటరీ క్లబ్ పొన్నూరు అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో రోటరీ పలు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా బాధితులను ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు. బాధితులకు ఉపయోగకరమైన నిత్యవసరాలు ఒక్కొక్క కిట్టు సుమారు రూ. 1000 చొప్పున 1600 మందికి కిట్లు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు తుఫానుల సమయంలో నిర్వాసితులకు ఆదుకున్న ఘనత రోటరీ క్లబ్ కు ఉన్నదని ఆయన తెలిపారు. కిట్లు అందజేయటంలో ఆసన్న హస్తం అందించిన సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా రోటరీ సభ్యులు డీజీఈ రాంప్రసాద్, పి డి జి రాజశేఖర్ రెడ్డి , ఈదర చందు , డాక్టర్ విష్ణు బాబు ,పొన్నూరు రోటరీ క్లబ్ సభ్యులు కొత్తమాసు రామకృష్ణ, వెంకటేశ్వరరావు, రెటీనా వీరయ్య, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

విజ్ఞాన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)9- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన యూనివర్సిటీ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని వరద ప్రభావిత కాలనీల్లో ఆహారం, బ్రెడ్, నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని 250 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి విజయవాడ సిటీ లోని చిన్ని నగర్, అజిత్ సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పీన్టీ నగర్, వైఎస్ఆర్ కాలనీ, ఆంధ్రప్రభ కాలనీ, తోట వారి వీధి, సింగ్ నగర్ కాలనీలోని ప్రజలకు బ్రెడ్ ప్యాకెట్స్, రైస్ ప్యాకెట్స్, గుడ్లు, నిత్యవసర సరుకులు అందజేశారు. మరి కొంతమంది విద్యార్థులు తాడేపల్లి లోని పలు కాలనీలలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ కార్యక్రమాల సర్వే లో పాల్గొన్నారు. కష్ట సమయంలో వరద బాధితులకు ప్రజలందరూ బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. వరద సహాయక చర్యల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్స్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

సమాజ సంరక్షణకు కుటుంబంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనవి

– కొత్తకోట మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 09 (నిజం న్యూస్)బీ కుటుంబంలో అందరి జీవితాలలో వెలుగులు నింపేందుకు త్రేవమానురాగాలు పంచేందుకు తల్లిదండ్రుల పాత్ర పెంచి పోషిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయేజ్ అన్నారు. దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి మరణాన్ని పురస్కరించుకొని కొత్తకోట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం దేవరకద్ర నియోజకవర్గం దమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే జిఎంఆర్ నివాసంలో ఆయన తండ్రి కృష్ణారెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయేజ్ మాట్లాడుతూ సమాజ సంరక్షణలో మన కుటుంబ బాధ్యతలు నిర్వర్తించడం చాలా ముఖ్యమైనవిగా పేర్కొన్నారు. బాధ్యతగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తించిన గావిళ్ల కృష్ణారెడ్డి కుటుంబంలోని అందరి మంచి చెడులను మనోభావాలను అర్థం చేసుకొని తీర్చిదిద్దడు కనుక నేడు దేవరకద్ర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే జిఎంఆర్ వంటి నాయకుని అందించారన్నారు. అలాంటిది చిన్నతనంలో పిల్లలను గుండెలపై నడిపించిన తండ్రి శాశ్వతంగా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని విషయం తెలిసిన ఏ కొడుకు కూతురు జీర్ణించుకోలేన్ని విషాదకరమైన సంఘటనగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ తోపాటు కొత్తకోట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయేజ్, మాజీ వార్డు సభ్యులు పెంటన్న యాదవ్ , మోహన్ రెడ్డి , జెసిబి రాములు , రాములు యాదవ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకవి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబరు09 ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజీ నారాణరావు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.కాళోజీ నారాయణరావు 110 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే కాళోజీ నారాణరావు నిజమైన నివాళులు అని చెప్పారు. నిజాం నవాబు నిరంకుశానికి వ్యతిరేకంగా సామాన్య మానవునికి సైతం అర్థం అయ్యే రీతిలో ఎన్నో కవిత్వాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తి అని కొనియాడారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, మార్కెట్ యార్డు చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09 సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిమజ్జన ప్రక్రియ పై సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు. వినాయక చవితి నుండి 5, 7,9,11వ రోజు నిమజ్జనం జరుగుతాయని, స్థానికంగా ఉన్న నల్ల చెరువు, రంగాపూర్ లో ఎక్కువగా నిమజ్జనం చేస్తారు కాబట్టి రెండు చోట్ల నిమజ్జనానికి కావల్సిన ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రెండు భారీ క్రెన్లు, కొక్కేలు, విద్యుత్ సౌకర్యం, మైక్ సిస్టం, బారికేడింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చూసుకోవాలని సూచించారు.20 మంది గజ ఇతగాళ్లను పెట్టల్సిందిగా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. ఫైర్ ఇంజన్, లైవ్ జాకెట్, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ను ఆదేశించారు.వైద్య శాఖ ద్వారా 108 వాహనం, ప్రథమ చికిత్స ఏర్పాట్లు అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ దీపాలు, జనరేటర్ ఉండాలని సూచించారు. నిమజ్జనానికి మధ్యాహ్నం 12 గంటల నుండి విగ్రహాల తరలింపు ప్రారంభం అయ్యే విధంగా,శాంతి భద్రతల బాధ్యతలను పోలీస్ శాఖకు అప్పగించారు. నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09సోమవారం ఐ.డి. ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.మొత్తం 71 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం కలక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటం పై నిర్లక్ష్యం వహించారాదని, ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని ఆశీస్సులతో అందరూ ఆరోగ్యంగా ఉండాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (నిజం న్యూస్) ఏ.బి. న్యూ లైఫ్ హాస్పిటల్ లో ప్రతిష్టించిన గణేశుని వద్ద, హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ.బి. న్యూ లైఫ్ హాస్పిటల్ చైర్మన్ డా. బాలకృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్ డా. అనిల్ కుమార్, మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ డైరెక్టర్ ఎర్ర అయిలేష్ యాదవ్, జనరల్ ఫిజిషియన్ డా. నిశాంత్, అంజనకుమార్, జలగం శరత్ గౌడ్, గిరీష్ కుమార్, మచగిరి, శ్రీనివాస్, శ్రీధర్, హరీష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడి మండపాలను సందర్శించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నిజం న్యూస్)చిల్కానగర్, ఉప్పల్ డివిజన్ల పరిధిలోని చిల్కానగర్ గుట్ట, బీరప్ప గడ్డ, రాఘవేంద్ర నగర్ సాయిరాం నగర్, చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతం, ఉప్పల్ భరత్ నగర్ లో వివిధ బస్తీల, కాలనీలలో ఏర్పాటు చేసిన గణేశుడి మండపాలను కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో బన్నాల గీతా ప్రవీణ్ పాల్గొన్నారు, న్యూ ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి కార్పొరేటర్ గీత ప్రవీణ్ లడ్డూని బహూకరించారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, శ్యామ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున మొదలగువారు పాల్గొన్నారు,

మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చేక్కులు పంపిణీ

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 9 (నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ సహాయార్థం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రజా పాలనకు అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంరక్షణకు పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. అలాగే దేవరకద్ర ప్రజల యోగక్షేమాలకు నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకులు జిఎంఆర్ కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్.జె బోయజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు 11.వ వార్డు ఇంచార్జ్ జేయం. మీషేక్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు పి. మేస్త్రి శ్రీను, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు, మోహన్ రెడ్డి , సాయిలు యాదవ్, యం అంజన్న యాదవ్,మహేష్ , కానయాపల్లి గోకరన్నా, దేవరకద్ర నియోజకవర్గ జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వానికి అపూర్వ స్పందన...

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్09 (నిజం న్యూస్) బిజెపి లో చేరేందుకు అన్నివర్గాల ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తున్నదనీ పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అన్నారు.సోమవారం ఆన్ లైన్ బిజెపి సభ్యత్వాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత భారత్ సాకారం కావాలంటే బిజెపి పటిష్టంగా ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం పొంది దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ కి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు.గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 30శాతం బిజెపికి అండగా నిలబడ్డారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అపి రెడ్డి పల్లి రాము,గోపాల్ యాదవ్,సత్యనారాయణ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (నిజం న్యూస్)తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మాజీ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం రవి కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ చేస్తున్న సేవలు ప్రజలకు చేరువవుతున్న అన్నారు. బీసీల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని గడ్డం రవికుమార్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బీసీలకు రుణాలు సత్వరమే మంజూరయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం వరద బాధితులకు అండగా నిలిచిన మైనంపల్లి

– నిత్యావసర సరుకుల తరలింపు వాహనాలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించిన ,మైనంపల్లి హనుమంత్ రావు ,ఉప్పల్ పరమేశ్వర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నిజం న్యూస్)భారీ వర్షాలతో ఖమ్మం పట్టణం జలమయమైంది. భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలకు అండగా నిలిచేందుకు మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్ ముందుకు వచ్చింది. భారీ మొత్తంలో నిత్యావసర సరుకులు, వస్తువులను సిద్ధం చేసింది.ఖమ్మం ప్రజల సహాయార్థం నిత్యావసర వస్తువులను తరలింపు కార్యక్రమాన్ని కొంపల్లిలోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసంలో సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, తదితరులు జెండా ఊపి సరుకుల వాహనాలను ప్రారంభించారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ ,కుద్బులాపూర్ మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కూన శ్రీశైలం గౌడ్,భూపతి రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ లు కొలను హన్మంత రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విఘ్నాలు తొలగి అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలి

– గణనాథుని ప్రత్యేక పూజలో భీమ ప్రసన్నలక్ష్మి బంగారయ్య దంపతులు

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 09 (నిజం న్యూస్) వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మంగయ్య గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజ మహోత్సవానికి మాజీ వార్డు సభ్యులు భీమ ప్రసన్నలక్ష్మి బంగారయ్య దంపతులు హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ప్రజలందరి విఘ్నాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ధనధాన్యాలతో విలసిల్లాలని విఘ్నేశ్వరుని కోరారు. ఈ సందర్భంగా ప్రసన్నలక్ష్మి బంగారయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామ పట్టణ ప్రాంతాలు అన్ని అభివృద్ధి సాధించాయన్నారు. అందులో భాగంగానే దేవరకద్ర నియోజకవర్గంలో నూతన బిడ్జి నిర్మాణాలు ప్రాజెక్టులు , చెక్ డ్యాములు చెరువుల పునరుద్ధరణతో రైతుల కళ్ళల్లో ఆనందం నింపింది అన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో మున్సిపల్ పట్టణాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలతో అభివృద్ధి సాధించారన్నారు. అనంతరం దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మున్సిపల్ పట్టణ గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని , వైస్ చైర్మన్ జయమ్మ , మున్సిపల్ కౌన్సిలర్ నారమాన్ పద్మ అయ్యన్న , భీమ ప్రసన్నలక్ష్మి బంగారయ్య దంపతులు , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 09 (నిజం న్యూస్): ప్రజా కవి కాళోజి 111వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుకేశిని మాట్లాడుతూ ఎక్కడో మరాఠాల కుటుంబంలో జన్మించిన కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్న డ, ఇంగ్లిష్ భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచారని అన్నారు. వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకుబడుల భాష.. నా మాతృభాష తెలుగు'అని ఎలుగెత్తి చాటిన మహానుభావుడు కాళోజీ అని అన్నారు. తెలంగాణ పలుకుబడితో ప్రజల మాట, వ్యథలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం..అందరికీ ఆదర్శప్రాయం. అందుకే ఆయన జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చీర్ల నాగన్న సాగర్, తిరుపతయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణనాథుల మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నిజం న్యూస్) వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లక్ష్మీనగర్, ఇంద్రనగర్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కంటెస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని, కార్పొరేటర్ ప్రభుదాస్ ను ముఖ్య అతిథులను శాలువాలతో గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సంక్షేమ సంఘం ప్రతినిధులు రామోహన్ రావు , కోటిరెడ్డి, రాజారెడ్డి, సదానందం, సతీష్, భూక్యా కాళే, శోభ తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ చిరస్మరణీయులు, పీర్జాదిగూడ మేయర్ మేయర్ అమర్ సింగ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (నిజం న్యూస్) ప్రజాకవి కాళోజీ నారాయణరావు కి పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ నివాళులర్పించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన కాళోజీ జయంతి కార్యక్రమంలో అమర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాళోజీ రచనలు ఇప్పటికీ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ సాహితీ ప్రస్థానంలో కాళోజీ ది ప్రత్యేక అధ్యాయమని, ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వరరావు, మేనేజర్ సుదర్శన్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్ భవన్ లో గవర్నర్ తో కలిసి పూజలు చేసిన అఖిల భారత గౌడ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు వీరబోయిన రజిత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (నిజం న్యూస్) వినాయక చవితి సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిర్వహించిన వినాయక పూజలో గవర్నర్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బూర వెంకటేశం గౌడ్ దంపతులు, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షులు జేఏసీ కో చైర్మన్ కూరెళ్ల వేములయ్య గౌడ్ అఖిల భారత గౌడ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు వీరబోయిన రజిత తదితరులు.

రెండు ఐ ఎఫ్ టీ యు ల ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సు

రామగుండం సెప్టెంబర్ 9,నిజం న్యూస్.ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తేదీ:08-09-2024. రోజున గోదావరిఖని ఆదిత్య ,భ్యాంకేట్ హాల్ లో 2. ఐ ఎఫ్ టి యుల ఆధ్వర్యంలో..250 మందితో ప్రాంతీయ సదస్సు రెండు ఐ ఎఫ్ టీ యు ల జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ ఈ రాజేందర్ ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో నాలుగు లేబర్ కోడులు,మూడు క్రిమినల్ ఆచట్టాలు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు జీవోల పై,ఐఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యురాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఏ వెంకన్న,చిలుక శంకర్, డి బ్రహ్మానందం,టి శ్రీనివాస్,బి అశోక్,ఈ రామకృష్ణ,జి మల్లేశంలు,పాల్గొని మాట్లాడడం జరిగింది.అనంతరం మార్కండేయ కాలనీ నుండి ఐఎఫ్ టీ యు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

రామగుండం సెప్టెంబర్ 9,నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,మంచిర్యాల జిల్లా కేంద్రంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసిన రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు.పేకాట ఆడుతున్న10 మందిని అదుపులోకి తీసుకొని రూ.52,320.(52 వేల మూడు వందల ఇరవై రూపాయల)నగదు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా,మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కెట్ ఏరియాలోని ఒక ఇంట్లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్,ఎస్ఐ ఉపేందర్ మరియు సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 10 మంది వ్యక్తులు, మరియు 52,320.రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు,పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది.

నిందితుల వివరాలు

1) నల్మాస్ జీవన్ కుమార్,తండ్రి పేరుకిషన్, వయస్సు:50,కులం:వైశ్య, ఓ సి సి:వ్యాపారం,ఆర్/ఓ గౌతమి నగర్,మంచిర్యాల.2) బుధార్థి శంకర్,తండ్రి పేరు,లింగయ్య. వయస్సు:45, సంవత్సరాలు,కులం: మునూరు కాపు,ఓ సి సి:వ్యాపారం,మంచిర్యాల హమాలివాడ .3) పార్థ రాజేంద్ర ప్రసాద్, లక్ష్మి కాంతయ్య,వయస్సు :54, కులం:వైశ్య,ఓ సి సి: వ్యాపారం,కాలేజ్ రోడ్, మంచిర్యాల.4) చందూరి సుదాకర్, తండ్రి పేరు,కిష్టయ్య, వయస్సు:70,కులం:వైశ్య, ఓసిసి: వ్యాపారం,ఆర్/ఓ రామ్‌నగర్,మంచిర్యాల. 5)గోపాల్ శర్మ వయస్సు:38 సంవత్సరాలు,కులం: బ్రాహ్మణ,ఓ సి సి :వ్యాపారం,మంచిర్యాల.6) దాసరి రవి,తండ్రి పేరు,రాజయ్య.వయస్సు:49, సంవత్సరాలు, కులం:మునూరు కాపు, %శీష%: సింగరేణి ఉద్యోగి,ఆర్/ఓ ఇందారం గ్రామం జైపూర్ మండలం.7) పులి శ్రీనివాస్,తండ్రి పేరు,మల్లయ్య, వయస్సు:47,కులం:గౌడ్స్. ఓ సి సి:వ్యాపారం,ఆర్/ఓ.రామకృష్ణాపూర్ రామాలయం ఏరియా.8) బోనగిరి యాదగిరి %o/శీ% సోమలింగం, వయస్సు:61 సంవత్సరాలు, కులం:వైశ్య,ఓ సి సి:రిటైర్డ్ సింగరేణి, ఉద్యోగి,ఆర్/ఓ తొళ్లవాగు, మంచిర్యాల. 9) సునీల్ కుమార్ బల్దు,తండ్రి పేరునారాయణ్ దాస్, వయస్సు:49,కులం: మార్వాడీ,ఓ సి సి: బిజినెస్,ఆర్/ఓ శ్రీనివాస్ టాకీస్ లైన్,మంచిరియల్.10) మిట్టపెల్లి రామారావు,తండ్రి పేరు కిషన్, వయస్సు:50,కులం: వెలమ, ఓ సి సి:వ్యాపారం, మచిర్యాల.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు,మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.

అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు

రామగుండం సెప్టెంబర్ 9,నిజం న్యూస్. రామగుండము పోలీస్ కమీషనర్ ఎం,శ్రీనివాస్ ఐపీఎస్,(ఐజీ) ఆదేశాల మేరకు ఈరోజు పెద్దపల్లి జోన్ జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టుపక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి తెలుకుంటా గ్రామం లోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వా పిడిఎస్ రైస్ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు సిబ్బంది ఆకస్మిత తనిఖీ చేయగా ఒక ఇంట్లో సంచులలో నింపిన ఉన్న పిడిఎస్ రైస్ సుమారు40 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ గలదు.అట్టి పిడియస్ రైస్ ఎల్లంకి అర్జున్ కి, చెందినదిగా గుర్తించడం జరిగింది. అదేవిధంగా పెద్దాపూర్ గ్రామం లో ఒక ఇంట్లో పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు,టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించగా బ్యాగ్ లలో నింపి ఉన్న 20 క్వింటాళ్ల పిడియస్ రైస్ చందా భారతి కి,చెందినవి గా గుర్తించి,పిడిఎస్ రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది. రెండు గ్రామాలలో పట్టుకొన్న 60 క్వింటాళ్ల పిడియస్ రైస్ ని తదుపరి విచారణ నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది.నిందితుల వివరాలుఎల్లంకి అర్జున్,తండ్రి పేరు రామయ్య,వయస్సు 33ముస్లిం,వైశ్య , తెలుకుంట,జూలపల్లి.(40 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీనం) చేసుకున్నారు.చందా భారతి.వైఫ్/ఆఫ్ చందా రాజు, పెద్దాపూర్,జూలపల్లి. (20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీనం)చేసుకున్నారు.

గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

రామగుండం సెప్టెంబర్ 9, నిజం న్యూస్. వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి:పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని,వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ సూచించారు. మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని చింతపండు వాడ ఏరియా లోని సిద్ధి వినాయక మరియు 100 ఫీట్ రోడ్ లోని అంజనీ పుత్ర గణేశ్ మండపంతోపాటు మరి కొన్ని ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఆదివారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు,ఆంక్షలు పాటించాలని,ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.అధికారులకు బందోబస్తు,పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని,మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని పోలీసులకు సూచించారు.సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్,మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఉన్నారు.

దొరవారి తిమ్మాపూర్ గ్రామములో పోలిస్ వారి చేయూత

- వరద భాదితులకు అండగా ఉంటామన్న గూడూరు సిఐ బాబు రావు

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 09 (నిజం చెబుతాం)గూడూరు మండలం దొరవారి తిమ్మాపురం గ్రామానికి చుట్టుపక్కల ఉన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బాహ్య ప్రపంచంతో రాకపోకలు జిల్లా ఎస్పీ సుధీర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గత పది రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు స్తంభించిపోగా నిత్యవసరాలు లభించకపోవడంతో ఆకలితో అలమటిస్తున్న గ్రామస్తుల పరిస్థితి తెలుసుకున్న గూడూరు సిఐ బాబురావు వెంటనే తన సర్కిల్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ గంగారం ఎస్.ఐ లు గిరిధర్ రెడ్డి, కుష కుమార్, రవికుమార్ మరి సిబ్బందిలతో కలిసి రెండు ట్రక్టర్ ల సహా యముతో అడవిలో 8 కిలోమీటర్లు ట్రాక్టర్లలోవెళ్తుండగా మూడు సార్లు బురదలో ట్రాక్టర్ దిగబడిన వెనుదిరగకుండా వెరే ట్రక్టర్ సహాయతాతో బయటకు తీసుకుని ఎంతకష్టమైన గ్రామాన్ని చేరుకొని గ్రామస్థులకు సహాయం చేయాలని గ్రామంని చేరుకుని 23 కుటుంబాలకు 15 రోజులకు సరిపడా నిత్యవసర సరుకులతో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న మూడు వాగులను దాటి గ్రామానికి చేరుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఆపద్బాంధవుల్ల గూడురు సిఐ బాబురావు ఆధ్వర్యంలో సర్కిల్ సిబ్బంది భరోసానివ్వడం జరిగింది.

పోలిస్ లకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు....

నిత్యావసరాలు లభించడంతో గ్రామస్తులు పోలీసువారికి ధన్యవాదాలు తెలుపుతూ తమ బాధను వెలిబుచ్చారు. చిన్నపిల్లలు పాలు లేక అల్లాడిపోతున్నారు అని, కొందరు ఇళ్లలో బియ్యం తడిసిపోయాయని, వండుకోవడానికి కూరగాయలు నిత్యవసరాలు ఏమీ లేకపోవడంతో చాలా వేదనను అనుభవించామని ఇలాంటి కష్ట సమయంలో దేవుడిలా ఆదుకున్న పోలీసు వారు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేము అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారి దయనీయ పరిస్థితిని చూసిన సీఐ బాబురావు మీ గ్రామానికి ఎటువంటి ఆపద ఉన్న వెంటనే పోలీసువారికి తెలియపరచాలని తప్పకుండా ఎల్లవేళలా మీకు సహాయ సహకారాలు అందించడానికి పోలీస్ వారు మీకు అందుబాటులో ఉంటారని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ గూడూరు ,కొత్తగూడ ,గంగారం మండలాల్లో ప్రజలు ప్రస్తుత వర్షాబావ పరిస్థితుల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పోలీసు వారికి సమాచారం ఇచ్చినట్లయితే తక్షణ సాయం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మూడు మండలాల ప్రజలకు భరోసానివ్వడం జరిగింది.

భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహా లను ఇంటింటికి తిరిగి వివరాలు తెలుసుకు%శీ% టున్న కలెక్టర్

- విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, శానిటేషన్, వైద్య శిబిరాలు నిర్వహించాలి. - పాఠశాల విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించిఅడిగితెలుసుకున్నారు

- వరదల వల్ల పడిపోయిన విద్యుత్ స్తంభాలను తొలిగించి కొత్త స్తంభాలు వేయాలి.

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,(నిజం న్యూస్) మహబూబాబాద్నియోజకవర్గ%శీ% లోని నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ అడ్జస్ట్ కుమార్ సింగ్ సందర్శించారు.భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలను ఇంటింటికి తిరిగి సందర్శించి వారికి అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, సానీటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ఆదేశించారు,గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాలను సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగితెలుసుకున్నారు,గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు, ఇప్పటివరకు (360) మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, సీజనల్వ్యాధులుప్రబలకుండా ప్రజలకు ముందస్తుఅవగాహన కల్పించి మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు,గ్రామంలోని (479) గృహాలు ఉన్నాయని ప్రతి ఇంటింటి సర్వే నిర్వహించి వరదల వల్ల నష్టపోయిన వివరాలు సేకరించడం జరిగిందన్నారు, గ్రామం పూర్తిస్థాయిలో సర్దుబాటు అయ్యేవరకు అన్ని శాఖసిబ్బందిసమన్వయంతో పనిచేసిప్రజలకుఅందుబాటులో ఉండాలని ప్రత్యేక అధికారి నిత్యంగ్రామాన్నిసందర్శించాలన్నారు,వరద ప్రభావం వల్ల తెగిపోయిన చెరువు కట్టను వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు, విద్యుత్ శాఖ ద్వారా గ్రామంలో వరదల వల్ల పడిపోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే కొత్త స్తంభాలు వేయాలని అన్నారు,డిఎస్ఆర్ గ్రూప్ స్వచ్ఛంద సంస్థ, వరదల్లో చనిపోయిన డాక్టర్ నునావత్ అశ్విని, స్మారకార్థం వందమంది బాధితులకు పది రకాల నిత్యావసర వస్తువులను మండల ప్రత్యేక అధికారి మరియన్న, కంపెనీ ప్రతినిధులు రవీందర్రావు, పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి జి. మరియన్న, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో బాలరాజు, వైద్య అధికారి డాక్టర్ నందన, గ్రామ కార్యదర్శి అరుణ, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు...

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 09: కురవి మండల కేంద్రంకు చెందిన కత్తి వెంకన్న బ్రెయిన్ లో బ్లడ్ ప్లాట్ వచ్చి పెరలాసిస్ తో ఇబ్బంది పడుతున్నారు.గత 20 రోజులు నుంచి హైదరాబాద్ కూకట్ పల్లిలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. రోజూ 5వేల నుండి 10వేలు ఖర్చు అవుతుంది.దాత్రుత్వం కోసం.స్నేహితులు, మనసుకున్న మారాజులు సన్నిహితులు, బంధువుల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.దాతలు, మనసున్న మారాజులు, స్నేహితులు వెంకన్న కుమారుడు కత్తి ప్రవీణ్ ఫోన్ పే,గూగుల్ పే నంబర్:9110597061 ను సంప్రదించాలని కోరుతున్నారు.సన్నిహితులు, శ్రేయోభిలాషులు సైతం సహాయం చేయండి.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ

రామగుండం సెప్టెంబర్ 9, నిజం న్యూస్. రామగుండం ఎారిశ్రావిక్ కేంద్రంలోఇందిరమ్మ కాలనీ, ఆదివారం రోజున ఫిషరీస్ చైర్మన్,పల్లికొండ రాజేష్ ఆధ్వర్యంలో..భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమ సహకారం తో నిరుపేద దినసరి కూలీ కుటుంబం ఇల్లు గడవలేని దీన పరిస్థితులలో మానవత్వంతో స్పందించి వేముల సంపత్,సౌజన్యంతో బియ్యం బస్తా తో పాటు,నిత్యవసర వస్తువులు పుర ప్రముఖుల మధ్య అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ.. రోజువారి దినచర్యలో భాగంగా ఇటీవల కూలి కార్మికునుగా సెంట్రింగ్ పనులలో విధులు నిర్వహిస్తుండగా దురదృష్టవశత్తు పై నుండి కింద పడి నడుము విరిగిపోయి కాలు చేతులు పనిచేయక ఆచేతన స్థితిలో ఉన్న సామల సత్తయ్యని, పరామర్శించి వారికి నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగినదని,సామల సత్తయ్య కి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని కుటుంబ%శీ% భారం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నటువంటి సందర్భం తీవ్రంగా మనసును కలచివేస్తున్నదని ఇంకా ఎవరైనా వీరి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని సామల సతీష్,కుటుంబానికి చేయూతను అందజేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు వేముల సంపత్,కునారపు ప్రేమ్ కుమార్,ధారంగుల కుమార్,గున్నాల శ్రీనివాస్,గున్నాల కృష్ణమూర్తి,బింగి రవి, ప్రదీప్,ఉమర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోదావరిఖని:విఠల్ నగర్ లో మహిళ ఉరి వేసుకుని మృతి

రామగుండం సెప్టెంబర్ 9,నిజం న్యూస్. సుల్తానాబాద్ మండలం,మూలసాల గ్రామానికి చెందిన చొప్పరి అంజయ్య తండ్రి నరసయ్య,34 సంవత్సరాలు, కులము తెనుగు, సంవత్సరముల కిందట గోదావరిఖని విఠల్ నగర్ నందు తన యొక్క భార్య మాధవి,కూతురు రీతిక తో నివాసం ఉంటూ.. సెంట్రింగ్ పని చేయుచున్నాడు. మృతునికి తన యొక్క భార్యయైన మాధవితో గత పది సంవత్సరాల కిందట వివాహం జరిగింది.అంజయ్య కుటుంబంకు మరియు యం డీ.యూసుఫ్ అను అతని కుటుంబం కు గత కొన్ని సంవత్సరాల కిందటి నుండి దగ్గర పరిచయం కలదు.తేదీ 7- 9- 2024 రోజున, ఉదయం అంజయ్య యొక్క భార్య అయిన మృతురాలు,చొప్పరి మాధవి వాట్సాప్ వీడియో కాల్ ద్వారా ఎండి యూసుఫ్ తో మాట్లాడి,అనంతరం తన ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్ కు తేదీ: 7- 9- 2024 రోజున, ఉదయం 10:00 ప్రాంతంలో ఉరివేసుకొని చనిపోయినది.అని మృతుని కూతురు రితిక చెప్పినదని ఫిర్యాదు.తన యొక్క భార్య మరణం లో అనుమానం కలదని, అట్టి అనుమానం యూసుఫ్ మీద ఉన్నదని దరఖాస్తు ఇవ్వగా.. అనుమానస్పద మరణం కింద కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.కే.రమేష్ ఎస్సై గోదావరి ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్.

ఎల్లాయిగూడెం మాజీ ఎంపీటీసీ కుటుంబాని కి తప్పిన పిడుగు ప్రమాద%శీ

చెన్నరావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 9(నిజం న్యూస్)గత పది రోజుల నుండి ఉరుములు మెరుపు ఈ దర గాలులతో కురిసిన వర్షంలో ఈ నెల 1వ తారీఖు రాత్రి 10 గంటలకు చెరువుకొమ్ము తండలో పిడుగు పడినట్టు భారీ శబ్ద%శీ% వచ్చిందితెల్లవారి రోజున తండలోని కొందరి ఫ్యాన్లు లైట్లు కాలినవని ముచ్చట్లు మాజీ ఎంపీటీసీ రమబాయి ఇంటి వాకిట్లో ఫారెస్ట్ నర్సరీ నుండి తెచ్చిన అడవిజాతి చెట్టును నీడ కోసం పెంచుకొని ఉన్నారు. ఆ చెట్టు ఎత్తుగా పెరగడంతో దాని పై నుండి ఇంటికి వేసిన కరెంటు వైరు 5, 6 ముక్కలుగా తెగి కాలి ఉంది. కరెంట్ ప్రాబ్లం అనుకొన్నారు3 రోజుల తర్వాత చెట్టు ఆకులు రాలడంతో గాలికిరాలవచ్చని అనుకున్నాము .ఇంకా మంటకు మాడినట్లు ఆకులు రాలడాన్ని చూసి చెట్టును గమనిస్తే పెనున్న రెండు కొమ్మలు దానికి ఆనుకొని ఉన్న మరో చెట్టుపైకొమ్మ కాలి ఉండడాన్ని తండావాసులు గమనించి మొన్న శబ్దమైనపుడు పడ్డ పిడుగు ఈ చెట్టుపైన పడిందని అందుకే అంత పచ్చ గున్న కొమ్మలు వాడిపోయాయని గుర్తించారు.ఒక వైపు పిడుగు పడిందని భయాందోళన మరో వైపు మనుష్యులకు పశువులకు ప్రాణ నష్టం జరుగలేదని ముఖ్యంగా రమబాయి కుటుంబానికి వారు ఆరాధిస్తున్న దేవుడు పెద్ద ప్రమాదం నుండి కాపాడినాడని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కాళోజి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,(నిజం న్యూస్).జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహాకవి కాలోజి 110వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ దేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, ఏడి గ్రౌండ్ వాటర్ వాటర్ సురేష్, డిహెచ్ఓజి.మరియాన్న,డిఎఓ విజయ నిర్మల, డిపిఓ హరి ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయంలోనీ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవం.

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 09: తెలంగాణ భాషా దినోత్సవాన్ని కురవి మండలం సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు కాళోజి చిత్రపటానికి నివాళులర్పించారు.సెప్టెంబర్ 9 వ,తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుతుంది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...తన యాసకు పట్టం కట్టిన వాడు,"ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక", బడి పలుకుల భాష కాదు -పలుకు బడుల భాష","పుట్టుక నాది, చావు నాది, బ్రతుకంతా దేశానిది" అని ఎలుగెత్తి చాటాడు కాళోజి.నిజాం నవాబుకు వ్యతిరేకంగా కలంతో సంధించాడు.ఎవరికీ భయపడని మనస్తత్వం కాళోజిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్,మరియు విద్యార్థిని, ఎండి అంజి పాషా,జి.బాలరాజు,బి.సరోజ, వి.శుభ,కే సారంగం,ఏ.ప్రగతి మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

కంబాలపల్లి గ్రామ చెరువు మత్తడి వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనుల పరిశీలన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,(నిజం న్యూస్)మహబూబాబాద్ నియోజక వర్గం లోనికంబాలపల్లి గ్రామ చెరువు (ట్యాంక్) ముత్తడి వద్ద జరుగుతున్న మరమ్మతు పనులను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సింగ్ పరిశీలించారు,రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు,చెరువు నీటిమట్టం వివరాలు, జరుగుతున్న పనులు గురించి కలెక్టర్ కు సాగునీటి పరుదల శాఖ అధికారులు వివరించారు,ఈ కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కోటయ్య, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

సంపూర్ణ పోషణ కోసమే పోషణ్ అభియాన్

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 09 (నిజం చెబుతాం) గూడూరు మండల భూపతి పేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఎదుగుతారు గర్భిణీ స్త్రీలకు శ్రీమతంలు ఈ కార్యక్రమంలో సిడిపీఓ విజయలక్ష్మి సూపర్వైజర్ రాజేశ్వరి పోషణ్ అభియాన్ చైతన్య అంగన్వాడి టీచర్లు రజిని స్వరూప జ్యోతి సుభద్ర గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లలు డాక్టర్లు ఆశాలు పాల్గొన్నారు

నిరుపేదలకు అండగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

-బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి.

బయ్యారం:సెప్టెంబర్. 09.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయితీ పరిధిలో గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గౌరారం, కోడిపుంజులతండలో తుఫాను దాటికి ఇండ్లు కూలడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య వారి ఆదేశాల మేరకు బయ్యారం రైతు సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బియ్యం నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.అలాగే ఎంఎల్ఏ గారితో మాట్లాడి వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాందాటి శ్రీనివాస్,తాడబోయిన ప్రభాకర్ యాదవ్,వట్టం సాంభశివరావు,శ్రీ పతి ఉపేందర్, కోడి బుచ్చయ్య,కేశోజు నవీన్,అఖిల్,కొడిపుంజులతండ,గౌరారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సుర్నపు సావిత్రి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,(నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత వార్డు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య, సతీమణి కామ్రేడ్ సుర్ణపు సావిత్రి చికిత్స పొందుతూ అపోలో ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు, వారి యొక్క పార్థివదేహానికి విప్లవ జోహార్లు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళినాయక్.హైదరాబాదులోని పలు ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థలతో వరద బాధితుల కోసం అత్యవసర మీటింగ్లో పాల్గొన్నటువంటి ఎమ్మెల్యే ఈ యొక్క విషయం తెలుసుకొని హుటాహుటిన మహబూబాబాద్ చేరుకొని కామ్రేడ్ సూర్ణపు సావిత్రి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోస్తూ దుఃఖించారుఎమ్మెల్యే మాట్లాడుతూ, కామ్రేడ్ సావిత్రమ్మ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు, బడుగు బలహీన వర్గాల కోసం తన మాట ఒక తూటాగా తన ప్రజాసేవే,జీవితంగా సుర్ణపు సోమయ్య ఆశయాల భాగస్వామిగా వారడిలో అడుగు వేస్తూ ప్రతిక్షణం వారికి చేదోడుగా వాదోడుగా ఉంటూ ప్రజా ఉద్యోగంలో తమకంటూ ఒక మంచి గుర్తింపు పొందినటువంటి దంపతుల మధ్య ఆ యొక్క దేవుడు ఇంత హఠాత్తుగా కామ్రేడ్ సావిత్రమ్మ నీ తీసుకెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు. వారి యొక్క సేవలు ప్రజా జీవితం చివరిస్థాయిగానిలిచిపోతయని,ఎంతోమంచితనంసంపాదించుకున్నటువంటి సావిత్రమ్మ లాంటివారు ఇకముందు చూడబోమని సుర్ణపు సోమయ్య కుటుంబంతో ఉన్నటువంటి అనుబంధం గత 15 నుండి 20 సంవత్సరాల నుండి కొనసాగుతుందని ఉమా మురళి నాయక్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు వారికి ఎంతో చేదోడుగా వాదోడుగా ఉంటూనిత్యంవారికిసహాయకారాలను అందిస్తూ మంచిలో చెడులో ఉమా మురళి నాయక్ కి వెన్నంటే ఉంటూ ఎనలేని ఐదు సంవత్సరాలు మచ్చ లేకుండా నిజాయితీగా కొనసాగిందంటే అది ఒక్క సూర్నపు సోమయ్య కుటుంబం ద్వారానే అని వ్యాఖ్యానించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి ,నాగయ్య , సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు అజయ్ సారధి , విజయ్ సారధి , మహబూబాబాద్ ప్రస్తుత పలు వార్డుల కౌన్సిలర్లు,పోతరాజు రాజు, జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖలీల్ , వివిధ పార్టీల నాయకులు సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కార్యదర్శిలు, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తాదిదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మరిపెడ హై స్కూల్ లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 09 నిజం న్యూస్ ఈరోజు మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతర రావు గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట ప్రధానోపాధ్యాయులు కాలోజీ చిత్రపటానికి పూలదండ వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషల్లో ఎన్నో భిన్నభిన్న యాసలలో ఉన్నాయని, తెలంగాణ యాసను కాలోజీ నారాయణరావు అభివృద్ధిలోకి తీసుకొచ్చారని చెప్పారు. కాళోజి నారాయణరావు నూరవ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం 2015 లో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరము తెలంగాణలో ఈ యొక్క ఉత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని మాట్లాడుతూ కాలోజీ గారు రచించిన నా గొడవ ప్రఖ్యాతిగాంచిన కావ్యమని చెప్పారు. పుట్టుక నాది, చావు నాది, బతుకు దేశానిది అని ప్రబోధించిన వ్యక్తి కాళోజీ అన్నారు. "దేశభాషలందు తెలుగు లెస్స" అని చెప్పారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా పండితులు సుధా, మంజు శ్రీ, పద్మ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు: వ్యాసరచన, పద్య పఠనం, చిత్రలేఖనం, కవితలు, కవి పరిచయాలు, ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలు, తెలుగు భాషకు సంబంధించిన విషయ విశేషాలో పోటీలు నిర్వహించి విజేతలకు, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు దేవుల, శ్రీశైలం, స్వప్న , ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిమల్ల తరుణ్ కుటుంబాన్ని పరామర్శించిన మండల జర్నలిస్టులు

- తరుణ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు.

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్ 9:కురవి మండల కేంద్రంలో ఇరవై రోజుల క్రితం తండ్రిని, నిన్న నానమ్మ ను కోల్పోయి పసి తనంలోనే వారిద్దరికీ తలకొరివి పెట్టిన గుడిమాల్ల తరుణ్ కుటుంబాన్ని టీయుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పరామర్శించారు.తరుణ్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు గుడిమల్ల భద్రయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించి,కడు పేదరికంతో సతమతమవుతున్న ఆ కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయి అప్పటి కప్పుడు 25 కేజీల బియ్యాన్ని తెప్పించి యూనియన్ పక్షాన అందజేశారు.టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ వెంట దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్,కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్,మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్,మండల ఉపాధ్యక్షులు గండమాల రోషయ్య,సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న,యూనియన్ బాధ్యులు గండమాల అశోక్,ఆమెడ నాగరాజు,పిడమర్తి ఉపేందర్,కాకి వెంకట్ రెడ్డి,కమటం నాగేశ్వరరావు,స్థానిక ప్రముఖులు దడిగల రవి,బూర్గుల కృష్ణ తదితరులు ఉన్నారు.ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లి కుటుంబ పరిస్థితిని సమీక్షించాలని ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...కురవి మండల జర్నలిస్ట్ రోశయ్య ఈ కుటుంబ పరిస్థితి ని తమ దృష్టికి తీసుకొని వచ్చారని,జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పెద్ద మనుసు తో చిన్నారి తరుణ్ కు,వారి కుటుంబానికి సహాయం చేసేందుకు మానవత్వంతో స్పందిస్తారని ఆశిస్తూ ముందు కెళ్తామన్నారు.తీవ్ర ఇబ్బందులలో ఉన్న ఈ నిరుపేద దళిత కుటుంబానికి దాతలు చేయూత అందించాలని జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మనస్ఫూర్తిగా కోరారు.

గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యం

- ఘనంగా సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ సంతోష్ నాయక్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9(నిజం న్యూస్)గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యమని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ సంతోష్ నాయక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ సంఘ వ్యవస్థాపాక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర ఇంచార్జ్ మాలోతు సైదా నాయక్ నాయకత్వంలో అనేక గిరిజన సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. అలాగే పదేళ్లుగా సేవాలాల్ సేన సాధించిన విజయాలను గుర్తు చేశారు. 500జనాభా కలిగిన ప్రతి తండాను ప్రత్యేక గ్రామపంచాయితీలుగా గత ప్రభుత్వం ప్రకటించడం సేవాలాల్ సేన ప్రధాన విజయమని, అలాగే గిరిజన రిజర్వేషన్ ను 10 శాతం పెరగడం కూడా సేవాలాల్ సేన సాధించిన విజయమన్నారు. పొడుకో తోడు కార్యక్రమం ద్వారా పోడు భూములకు పెట్టాలిప్పియ్యడం కూడా సేవాలాల్ సేన విజయంలో అంతర్భాగమని ఆయన గుర్తు చేశారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం వంటి కీలక విజయాల్లో సేవాలాల్ సేన ప్రధాన భూమికలి పోషించిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవాలాల్ సేన అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, గిరిజన మహిళలపై నిత్యం ఏదో ఒక చోట దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం అరికట్టాలని, ప్రత్యేక చట్టం తీసుకొచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ప్రత్యేక ఎస్టీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు దారిమళ్లకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.సీఎంఓ పేషిలో ఓ గిరిజన అధికారిని నియమిస్తే గిరిజనుల సమస్యలు నేరుగా తీసుకెళ్లే అవకాశాలున్నాయాన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు దినం ప్రకటించి గతంలో కేటాయించిన నిధులకు బదులుగా రెట్టింపు నిధులను కేటాయించి మండల కేంద్రాలలో కూడా జయంతిని నిర్వహించుకునేలా ఆర్డర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజి

- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజి.
- కొమ్మవరపు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయుడు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9,(నిజం న్యూస్) ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిమండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో ప్రధానోపాధ్యాయులు ఉపదాయులు కాళోజీ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా హెచ్ ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన వారు మాట్లాడుతూ, తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడని, వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని, భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింప బడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని, తెలంగాణ భాష, యాసను బతికించుకోవాలని, ప్రతి ఊరిలో గ్రంథాలయం ఉండాలని, మనది బడి పలుకుల భాష కాదని పలుకుబడుల భాష అని,మన భాష పరిరక్షణలో ఇటు ఉపాధ్యాయులుగా మనం, అటు సాహితి కారులు సమాజక బాధ్యతగా మన తెలంగాణ భాష, యాసను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే బాల కవి సమ్మేళనం, వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈసమావేశంలోఉపాధ్యాయులు ఆర్ విజయ్ కుమార్,జి స్వప్న,కె రమేష్, ఎమ్ సునీత,సి సి హెచ్ ప్రేమాకుమార్,కె రామయ్య, బి రిషిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నష్టం జరిగిన పంట పొలాలు సర్వే చేస్తున్న ఏ ఈ ఓ అలేఖ్య

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 09 (నిజం చెబుతాం) గూడూరు మండలం దామరవంచ గ్రామంలో ఎడతెరిపి లేకుండా కొడుతున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట పొలాలు సర్వే చేస్తున్న ఏ ఈ ఓ అలేఖ్య దామరవంచ గ్రామ పరిధిలో గల పిల్లిగుండ్ల తండా లక్ష్మీ తండా మొక్కజొన్నపంట పొలాలు దగ్గరికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ గూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ దారం జానీ లింగయ్య పబ్బోజు రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు

శిథిలమవడానికి సిద్ధంగా ఉన్న పాకాలేరు బ్రిడ్జి

- చూసి చూడనట్లు అధికారులు.

బయ్యారం:సెప్టెంబర్. 09.(నిజం చెపుతాం)గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై నిత్యం అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయి.ఈ మధ్యకాలంలో ఆర్ అండ్ బి శాఖ నుండి రోడ్డు విస్తరణలో భాగంగా నేషనల్ హైవే రోడ్డుగా ప్రకటించినా..మెయింటెనెన్స్ వర్క్ మూలన పడేసిన అధికారులు.అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు కన్నెర్ర చేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే మహబూబాబాద్ ప్రధాన రహదారిపై కొరవి మండలం బంచరాయి తండ గ్రామ సమీపంలో ఉన్న పాకలేరు బ్రిడ్జి మొత్తం వర్షపు నీటితో నిండి నీరు ఎటు కదలకుండా బ్రిడ్జి పైనే ఉండటంతో బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని వాహనదారులు వాపోతున్నారు.బ్రిడ్జి మీద నీళ్ళు వెళ్ళే రంధ్రాలపై ఇసుక మెటలు వెయ్యడంతో వర్షం ఎటు వెళ్ళే వీలు లేక బ్రిడ్జ్ మీదనే నీరు నిలిచింది.వెంటనే పాకాలేరు బ్రిడ్జిపై ఉన్న ఇసుక మెటలు,చెత్త చెదారంతో పాటు ఆగి ఉన్న నీటిని తొలగించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బ్రిడ్జి శిథిలం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.దీనిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.లేని ఎడల బంచరాయి తండ సమీపంలో పాకాల ఏరు బ్రిడ్జి కూలడం ఖాయం అని పలువురు అధికారుల తీరును విమర్శిస్తున్నారు.

ఘనంగా బిట్స్ లో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 9: స్థానిక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ భూపాలపల్లి లో తెలంగాణ తెలుగు భాష దినోత్సవం వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రాజేష్ కుమార్ చౌదరి మాట్లాడుతూ... అతను ఒక తెలంగాణ తొలిపొద్దు అని 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారు అని కాళోజీ నారాయణరావు 9 సెప్టెంబర్ 1914 జన్మించాడు మరియు 13 నవంబర్ 2002 మరణించాడు.అతను ఒక భారతీయ కవి అని స్వాతంత్ర్య సమరయోధుడు, ఫాసిస్ట్ వ్యతిరేక మరియు తెలంగాణ రాజకీయ కార్యకర్త అని 1992లో ఆయనకు పద్మవిభూషణ్ అవార్డు లభించింది తెలంగాణ యువతరం అతని ఆదర్శవంతంగా తీసుకోవాలని అప్పటి తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. మరియు అదే విధంగా పిల్లలకు అతనొక స్ఫూర్తిదాయకమని అతని లాంటి గొప్ప వ్యక్తిత్వం అందరికీ రావాలని మనసారా దీవించారు. మరియు అదే విధంగా తెలుగు ఉపాధ్యాయులకు సూచన చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని ఒక కాళోజీ నారాయణరావు లాగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం.
- ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9(నిజం న్యూస్)భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ, హైదరాబాద్ స్టేట్ నిజాం నవాబుల ఆధీనంలో ఉందని ఆ సమయంలో గ్రామాలలోని బలహీన ప్రజలను బలవంతులైన పటేల్, పట్వారి, భూస్వామ్య పెట్టుబడి వర్గాలు శ్రమ దోపిడికి గురి చేస్తూ బానిసలుగా చూసేవారని, అలాంటి పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాటానికి బలం చేకూరిందని ఎం సి పి ఐ యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు. సోమవారం జరిగిన ఒక పార్టీ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ... సెప్టెంబరు 10వ తేదీ నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా డివిజన్ వ్యాప్తంగా నిర్వర్తించాలని కార్యకర్తలను కోరినారు. భూమి, బుక్తి, విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో సుమారు నాలుగు వేలకు పైగా అమరులు అయ్యారని, 3000 గ్రామాలలో కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడిందని, ఇది గమనించిన నిజాం ప్రభువు తన ఉనికికే ప్రమాదం వస్తుందని గమనించి హైదరాబాద్ స్టేట్ ను భారత దేశంలో విలీనం చేసి, హైదరాబాద్ స్టేట్ కమ్యూనిస్టుల చేతికి వెళ్ళకుండా ఒప్పందం కుదుర్చుకున్నాడని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ఒక మరుపురాని ఘట్టంగా గుర్తింపును పొందిందని, అలాంటి పోరాటాన్ని నిర్వీర్యం చేయడానికి కొన్ని రాజకీయ శక్తులు మనువాద ముసుగులో ప్రయత్నం చేస్తున్నారని, అది వారి అజ్ఞాన బుద్ధికి నిదర్శనమని అన్నారు. సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాదులోని ఓంకార్ భవన్లో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రథమ సభను పార్టీకార్యకర్తలు,మేధావులు,సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని కోరినారు.

బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల, సెప్టెంబర్ 9(నిజం చెపుతాం)ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.భూ తగాదాలు,ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 9(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో కాళోజి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కాసు దేవరాజ్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు గారు ప్రజాకవి, మానతావాది,సామాజిక తత్వవేత్త, దార్శనీకుడని కొనియాడారు. సమకాలీన సామాజిక సమస్యలను తెలంగాణ భాషలలో కవిత్వాలు, గేయాలతో ప్రజలను నిద్రలేపి చైతన్య పరిచిన కాళోజి నిజాం నవాబుకు బెదారకుండా పాలకులను అక్షరాయుధలను సంధించి ప్రజాకవిగా నిలిచారన్నారు.తెలంగాణ కవి ఆయన సేవలను గుర్తించి కాకతీయ విశ్వవిద్యాలయ డాక్టరేటుతో 1992 లో, కేంద్ర ప్రభుత్వం పద్మభూషణంను ప్రదానం చేసిందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ప్రభుత్వం కాళోజి శతజయంతి సందర్భంగా సెప్టెంబర్ తొమ్మిదవ తేదీని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారి ఆదేశానుసరం బాధిత కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మార్వో

(నిజం న్యూస్) జహీరాబాద్ ప్రతినిది సెప్టెంబర్ 09 జహీరాబాద్ నియోజికవర్గం న్యాల్కల్ మండల్ అమ్రాబాద్ గ్రామానికి చెందిన బేగరి రవీందర్ తండ్రి రాంచందర్ గారు 06-09-024 నాడు అధిక వర్షం తో సొట వాగు రావడం తో వాగు దాటే సమయంలో కొట్టుకోపోయి మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే మృతుడి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి అన్ని కోరారు సానుకూలంగా స్పందించి తక్షణ సహాయం క్రింద 5 లక్షల చెక్కను ఎమ్మార్వో భూపాల్ గారు మృతుడి కుటుంబానికి అందించడం జరిగింది ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి చరవాణి లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అనివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చార ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామ్ రావు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు కలరు

ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు...

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ :9 (నిజం న్యూస్)మహబూబాబాద్ మండల పరిధిలోని శివారు అనంతారం ఆదర్శ పాఠశాలలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ప్రిన్సిపల్ డి. అమరావతి అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది. ప్రిన్సిపాల్ డి. అమరావతి మాట్లాడుతూ.... తెలంగాణ వైతాళికుడు, ప్రజల పక్షంవహించిన ప్రజాకవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మవిభూషణ్, కాళోజీ నారాయణరావు కాళోజీ స్ఫూర్తిని కొనసాగించేందుకు ఆయన జయంతిని నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం. అన్యాయానికి ఎదురొడ్డి నిత్య చైతన్య శీలి. జీవితమే గమనం, ఉద్యమమే శ్వాసగా జీవించిన మహానుభావుడు. అందుకే ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు 'అన్యాయానికి దిశానిర్దేశం చేసేవాడు'. కాళోజీ 1914 సెప్టెంబర్ 9న కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని రట్టిహల్లి గ్రామంలో జన్మించారు. అతని తల్లి రమాబాయమ్మ కన్నడిగు మహిళ. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. మాడపాటి, సురవరం, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పి.వి.నరసింహారావులతో పాటు అనేక ఉద్యమాల్లో కాళోజీ పాల్గొన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడే నిజాం ప్రభుత్వ నిషేధాన్ని ఉల్లంఘించి వరంగల్ లో గణపతి ఉత్సవాలు నిర్వహించారు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాప్తి చేయాలనే ఆకాంక్షతో ఆంధ్ర సారస్వత పరిషత్‌ను స్థాపించిన వారిలో కాళోజీ ప్రముఖులు. అభ్యర్థి ఏపార్టీ వార్టీ వాడని కాదు.. ఏపాటి వాడో చూడు..ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు..పెట్టుకునే టోపీ కాదు.. పెట్టిన టోపీ చూడు.. ఎన్నికల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకోవడం ఎంత ముఖ్యమో.. కాళోజీ తెలియచేశారు. తూటాల్లాంటి మాటలతో గుండెల్లో గుచ్చుకునే కాళోజీ కవితల గురించి.. ఎన్నిసార్లు చెప్పినా తక్కువే. కాళోజీ ఒక కళాశాల.. వాడుక భాషలోని మాధుర్యాన్ని చాటిచెప్పి అవినీతిని అక్షరాలతో బద్దలు కొట్టిన మహానుభావుడు మన కాళోజీ. అందుకే కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. దీంతో..కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నా

ఎస్టి కళాశాల వసతి గృహానికి సిసి రోడ్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు కి వినతిపత్రం

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9(నిజం న్యూస్) ఎస్టి కళాశాల వసతి గృహానికి సిసి రోడ్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు కి వినతిపత్రం అందచేశారుఅనంతరం విద్యార్థి నాయకులు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్,ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డి వై ఎఫ్ వై పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణ, మాట్లాడుతూ... నర్సంపేట మండలంలోని రాజు పేట గ్రామ శివారులోని ఉన్న గిరిజన సంక్షేమ కళాశాలలో 140 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వివిధ ప్రాంతాల నుండి కళాశాల వసతి గృహంలో అడ్మిషన్ పొంది పట్టణంలోని ఉన్న వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలకు వెళు తున్న క్రమంలో కళాశాల వసతి గృహం నుండి మెయిన్ రోడ్ వరకు రోడ్డు మొత్తం బురుద కావడం వలన విద్యార్థులకు, మరియు హాస్టల్ వచ్చే సామాగ్రి తరలించే క్రమంలో వాహనాలు బురదలో దిగబడం వలన విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది కావున సంబంధిత అధికారులు స్పందించి, ఎస్టి కళాశాల హాస్టల్ కు సిసి రోడ్ నిర్మాణం ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీడీవో గారిని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ రఘుపతి ప్రశాంత్ శివ మల్లికార్జున్ సంపత్ హరిబాబు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులకు స్టడీ టేబుళ్లను అందజేసిన యువజన సంఘాల అధ్యక్షుడు అమరేందర్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 9(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలకేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఇల్లంతకుంట గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు ఉప్పల అమరేందర్ సోమవారం రోజున స్టడీ టేబుల్ లను అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అమరేందర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమరేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు , మండలలోని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శిస్తు సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్వి నాయకులు

సిరిసిల్ల, సెప్టెంబర్ 9(నిజం చెపుతాం) భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల సందర్శనలో భాగంగా సోమవారం రోజున సుందరయ్య నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థులు,ఉపధ్యాయ బృందంతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.పాఠశాల సందర్శనలో బాగంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పథకం బాగుందా లేదా అని మెను ప్రకారమే విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని వాకబు చేశారు.వర్షాలు పడ్డప్పుడు పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలుస్తున్నాయని దానితో దోమలు తయారై విద్యార్థులు విష జ్వరాలకు దారితీస్తుందని వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, పాఠశాల గేటు విరిగిపోవడం జరిగిందని దానికి కూడా మరమ్మతులు చేయాలని, విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు . అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ సమస్యలను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం దృష్టికి తీసుకువస్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమస్యలు పరిష్కరించేలా చూస్తామన్నారు.పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ పౌడర్ కొట్టించాలని ,పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు రోగాల బారిన పడకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతిరోజు జిల్లాలో ఉన్న రెండు మూడు ప్రభుత్వ పాఠశాలల్లో సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు నవీన్ కోడం వెంకటేష్, నరేష్,సాయి,తిరుపతి శ్రీనివాస్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ వైద్యులపై ఐఎంఏ దాడులను వెంటనే నిలిపివేయాలి

- ఎం సిపిఐ (యూ) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి డిమాండ్
- ఉద్యమానికి ఎం సిపిఐ (యు) సంపూర్ణ మద్దతు ....

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9(నిజం న్యూస్)గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం అందించే ఆర్ఎంపి , పి.ఎం.పి లపై గత కొంతకాలంగా ఐఎంఏ దాడులు చేస్తూ ,పేదలకు వైద్యం అందకుండా చేస్తుందని ,వెంటనే ఆర్ఎంపి , పి.ఎం.పి లపై దాడులను నిలిపివేయాలని ఎం సిపిఐ (యు) వరంగల్ జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా 9 న నర్సంపేటలో ఆయన మాట్లాడుతూ ,కార్పొరేట్ బడా ప్రైవేట్ ఆస్పత్రులకు పేద ప్రజల సొమ్మును దోచి పెట్టేందుకు , పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ ఈ రకమైనటువంటి దాడులు చేయడం సరైనది కాదన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ , పిఏపీల సేవలు ఎంతో అమోఘమైనవని ,నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ , వైద్యం చేస్తున్న వారిని కాపాడుకోవడం కోసం ప్రజలు ముందుకు రావాలని కోరారు .

కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
-ఘనంగా జయంతి వేడుకలు

సిరిసిల్ల, సెప్టెంబర్ 9(నిజం చెపుతాం)కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్, డీవైఎస్ఓ రాములు, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపి నిధుల నుండే మంజూరైన బోర్ మోటర్ ప్రారంభ

వీర్నపల్లి, సెప్టెంబర్ 9, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల నుండి గ్రామములో త్రాగు నీరు కోసము బోరు, మోటార్ పంపుసెట్, వాటర్ ప్లాంట్ కోసము 2 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గర్జనపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి బోర్ మోటర్ ను ప్రారంభించారు. సందర్భంగా బండి సంజయ్ కుమార్ కి గర్జనపల్లి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి లాకవతు, జిల్లా ఎస్టీ ప్రధాన కార్యదర్శి రమేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాలోతు ప్రకాష్, బూత్ అధ్యక్షుడు రాజేందర్, గజన లాల్ కెలోత్ గంగ్య నాయక్, కృష్ణ, రాకేష్ గౌడ్, తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ కి వినతి పత్రం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9, (నిజం చెపుతాం) సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించి కార్మికులందరికీ ఉపాధి కల్పించాలని, వర్కర్ టూ ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలని, పవర్లూమ్ కార్మికులకు రావలసిన 2023 సం.10 శాతం యారన్ సబ్సిడీని తగ్గించ కుండా వెంటనే అందించాలని, హైదరాబాదులోని చేనేత భవన్ లో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మేడం ని కలిసి ప్రస్తుతం సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ, టెక్స్టైల్ పార్క్ పరిస్థితి వివరించి, ఉపాధి లేక కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేసి, వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారం, పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికుల, ఆసాముల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసి సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దాదాపు1500 మంది కార్మికుల సంతకాలతో ముఖ్య మంత్రి గారికి రాసిన వినతి పత్రాన్ని కూడా ప్రిన్సిపల్ సెక్రెటరీ మేడం గారి ద్వార ముఖ్య మంత్రి గారికి అందించాలని ఇవ్వడం జరిగింది.